



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

బుధవారం, 28 మే 2025

అనంతపురం
శ్రీ సత్యసాయి

పేజీలు 11


# నారీ"మణులు"!!

- యువ తేజాల వైపుగా  అధిష్టానం చూపు..
- తెలుగు మహిళల్లో కొత్త జోష్‌కు యువనేత పచ్చజెండా?
- కరువు జిల్లా అనంతలో మారనున్న మహిళా కమిటీలు
- సమర్థుల పగ్గాలకే ప్రజా ప్రతినిధుల సిఫారసులు
- గడప గడప నుండి పార్టీ బలోపేతమే లక్ష్యంగా వ్యూహాలు
- చిత్తశుద్ధి పోరాటపటిమ గల మహిళ నాయకురాళ్ల కోసం అన్వేషణ





అనంతపురం, మేజర్ న్యూస్: ఏదైనా ఎక్కడైనా సరే పతనం చెందాలన్నా విజయం సాధించాలన్న అందు వెనుక నారీ"మణుల హస్తం సుస్పష్టం. వారే తలుచుకుంటే రాజకీయ పార్టీలే కాదు దేశాన్ని కూడా అగ్రస్థానంలో నిలుపుతారు అనడానికి నిదర్శనమే ఆపరేషన్ సింధూర్. అంతటి మహిళలను అందులోనూ చిత్తశుద్ధి పోరాట పటిమ కలిగిన యువ తేజాల కోసం అన్వేషణ సాగిస్తుందట తెలుగుదేశం అధిష్టానం. గడిచిన 2024 ఎన్నికల్లో తెలుగుదేశం జాతీయ యువ నేత నారా లోకేష్ కొత్తవారికి అందులోనూ యువత కు ఎమ్మెల్యే స్థానాలను కేటాయించి రాష్ట్రంలో రాజకీయ పార్టీల రికార్డులు బద్దలు కొట్టేలా అత్యధిక ఎమ్మెల్యే స్థానాలతో విజయకేతనం ఎగరవేశారు. అందులో భాగంగానే తెలుగుదేశం పార్టీని పట్టణాలతో పాటు గ్రామ గ్రామాన అది కూడా గడప గడప నుండి తెలుగు మహిళల్లో కొత్త జోష్ నింపేలా

మిగతా 4లో

### కుటుంబ సమేతంగా ముత్యాలమ్మ స్వామిని దర్శించుకున్న

# తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**గార్లదిన్నె, మేజర్ న్యూస్ :** గుంతకల్ మండల పరిధిలోని జి. కొట్టాల గ్రామంలో వెలిసిన ముత్యాలమ్మ దేవాలయాన్ని తాడిపత్రి ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు . మంగళవారం ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగరాజు స్వామి ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదించి ఘనంగా సత్కరించారు. అనంతరం తాడిపత్రి నియోజకవర్గం ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ ... అమ్మవారి ఆలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని అన్నారు. అంతేకాక తాడిపత్రి నియోజకవర్గ ప్రజలపై వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.





### వావ్ శ్యామ్..

# ఏంటి బరితెగింపు..?

- ప్రభుత్వ టీచర్‌తో ప్రైవేట్ పాఠాలా..?
- నేడు శ్యామ్ సౌజన్యంతో అరుణ్ స్టడీస్ యాప్‌లో గవర్నమెంట్ టీచర్ అరుణ్ కుమార్ లైవ్ పాఠాలు..
- విద్యాశాఖ కమిషనర్.. పాఠశాల డైరెక్టర్ అసలు ఉన్నారా..?




**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** వావ్ శ్యామ్... ఏంటి బరితెగింపు..? ప్రభుత్వ వేతనం తీసుకునే ఉపాధ్యాయులను స్వలాభం కోసం ప్రైవేట్ కోచింగ్ రొంపి లోకి లాగావ్. శ్యామ్ కోచింగ్ సెంటర్ లోనే కాకుండా సాంఘిక మాధ్యమాలైన యాప్, యూట్యూబ్ లో ప్రైవేట్ తరగతులు నిర్వహించడం ఏమిటి..? విశాఖపట్నం కు చెందిన గవర్నమెంట్ టీచర్ అరుణ్ కుమార్ ప్రభుత్వ వేతనం

మిగతా 2లో




## యోగాతో మానసిక ప్రశాంతత

### - యోగాంధ్రలో ఎంపీడీఓ కొండన్న



రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో కొంత సమయం వెచ్చించి యోగా చేస్తే మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎంపీడీఓ కొండన్న అన్నారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మంగళవారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన యోగావల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం ఎంఈఓ 2 వెంకటరమేష్, సచివాలయ ఉద్యోగులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది, కార్యాలయ సిబ్బందితో కలిసి యోగాసనాలు వేశారు.

## ఏపీ మోడల్ లాసెట్ పోస్టర్ విడుదల..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఏపీ బీసీ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో జూన్ 1న నిర్వహించబోయే మోడల్ లాసెట్ పోస్టర్ ను అనంతపురం బార్ అసోసియేషన్ లో న్యాయవాదులు విడుదల చేశారు. ఈ సందర్భంగా బిసి న్యాయవాదుల సంఘం రాష్ట్ర కన్వీనర్ సాకేనరేష్ మాట్లాడుతూ.. గత తొమ్మిది సంవత్సరాలుగా ఈ మోడల్ లాసెట్ నిర్వహిస్తున్నామని ఇది 9వదని దీని ద్వారా ప్రధాన లాసెట్ రాసే అభ్యర్థులకు ఉపయోగకరంగా ఉంటుందని గతంలో నిర్వహించిన మోడల్ లాసెట్ ప్రశ్నపత్రం లోని అంశాలు ప్రధాన పరీక్షల్లో వచ్చాయని దానివల్ల ఎంతోమంది లబ్ది పొందారని తెలిపారు. కనుక లాసెట్ రాసే అభ్యర్థులు తమ పేర్లు 9441888834, 9985302299, 7799912225 నంబర్స్ కి ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని ఈ పరీక్ష జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న నెహ్రూ స్కూల్ లో ఉదయం 10 గం. నుంచి 11.30గం., వరకు జరుగునని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు రంగనాయకులు, బాలాజీ నాయక్, మురిపాల నాగేంద్ర, లక్ష్మీనారాయణ, రఘు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ యోగా డే



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో దాస నాయక్ ఆధ్వర్యంలో జాతీయ యోగా డే సందర్భంగా యోగా కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఓ ఆర్ డి యోగానంద, పరిపాలన అధికారి బలరాం రావు, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, జూనియర్ అసిస్టెంట్ నారాయణస్వామి, పంచాయతీ కార్యదర్శులు, వెంకటరమణ, నాగరాజు, రాజు, కార్యాలయపు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది వైద్య సిబ్బంది వారు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పుట్టపర్తి మండల పరిధిలోని ప్రశాంతి గ్రామం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద వైఎస్ ఆర్సిపి నాయకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వైసీపీ యువజన అధ్యక్షుడు సందీప్ నాయుడు, సతీష్ నాయుడు తెలిపారు. తొలుత కేకు కోసి జన్మదిన వేడుక చేసుకున్నారు. అనంతరం ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సందీప్ నాయుడు మాట్లాడుతూ.. నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి దుద్దుకుంట ఫౌండేషన్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, కార్యకర్తలకు అండగా ఉంటున్నారన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి అర్బన్ మండల కన్వీనర్ రవి నాయక్, మాధవరెడ్డి, రిషికేశవరెడ్డి నాగిరెడ్డి దాసిరెడ్డి,రాష్ట్ర మహిళా నాయకురాలు , సాయి లీల రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## యోగా సాధనకు సంపూర్ణ ఆరోగ్యం



గుమ్మగట్ట మేజర్ న్యూస్: మంగళవారం గుమ్మగట్ట మండల గ్రామ పంచాయతీలో ఎంపీడీవో రామకృష్ణ ఆధ్వర్యంలో జూన్ 21వ తేదీన నిర్వహించే ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మే 21 నుండి జూన్ 21 వరకు వివిధ రకాల పోటీలు నిర్వహణలో భాగంగా యోగ పై అవగాహన కల్పించడం జరిగింది.జడ్పీహెచ్ హై స్కూల్ గ్రౌండ్లో ప్రజలకు మరియు ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో పాఠశాల చిన్నారులతో కలిసి యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ.. రోజు ఒక గంట సాధన చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది అని ఉదయం 7. గంటల నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ శిక్షణలో ప్రజలు పిల్లలు సాధన చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, ఎనర్జీ ఎస్ ఏపీవో సురేష్ బాబు, వెలుగు సిసి అనోకు , డి వై ఎంపీడీవో ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.

# వావ్ శ్యామ్.. ఏంటి బరితెగింపు..?

మొదటి పేజీ తరువాయి

తీసుకుంటూ కాసుల కక్కుర్తి తో శ్యామ్ కోచింగ్ సెంటర్ కు పనిచేస్తున్నాడు. రోజుకు 20,000 చొప్పున ఈ ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్యామ్ కు అమ్ముడుపోయాడు. నేడు శ్యామ్ కోచింగ్ సెంటర్ లైవ్ క్లాసులలో యూట్యూబ్ ద్వారా శ్యామ్ కోచింగ్ సెంటర్ టీ షర్ట వేసుకొని తరగతులు చెప్పేందుకు సిద్ధమయ్యాడు. పోటీ పరీక్షల ద్వారా ప్రభుత్వ కొలువు సంపాదించాలనుకున్న అభ్యర్థుల ఆశలను కాసులుగా మార్చుకున్న శ్యామ్ వెంట నడుస్తున్న ఈ ప్రభుత్వ ఉపాధ్యాయులు అందరూ విద్యాహక్కు చట్టం, సివిల్ కోడ్ ఉల్లంఘన కింద శిక్షార్హులే అని విద్యాశాఖ వర్గాలు బహిరంగంగా చెబుతున్నాయి. అయినా కాకినాడ లో ఈ విధంగా యూట్యూబ్ ఛానల్, యాప్ ద్వారా ప్రైవేట్ తరగతులు బోధిస్తున్న విశాఖపట్నం గవర్నమెంట్ టీచర్ అరుణ్ కుమార్ పై అక్కడి ఎంఈఓ లేదా డీఈవో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

ఇక విద్యాశాఖ కమిషనర్ పాఠశాల డైరెక్టర్లు ఉన్నారా.. మామూళ్ల మత్తులో జోగుతున్నారా.. అంతు చిక్కడం లేదు. అరుణ్ స్టడీస్ అనే సొంత యాప్ కూడా నిర్వహిస్తూ ఈ ప్రభుత్వ బడిపంతులు అడ్డదారిలో కోట్లకు పడగలెత్తుతుంటే ఎందుకు అడ్డుకట్ట వెయ్యలేకపోతున్నారో విద్యాశాఖ అత్యున్నత అధికారులే సమాధానం చెప్పాలి.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

### -సన్మానించిన బుక్కపట్నం వైయస్సార్సీపి వింగ్ అధ్యక్షులు నాయకులు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో వైయస్సార్సీపి నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా పుట్టపర్తి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మరియు మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలను నాయకుల ఆధ్వర్యంలో తేరు కూడలి నందు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు అనంతరం షాది ఖానాలో వైఎస్ఆర్సిపి నాయకులు సమావేశం ఏర్పాటు చేసుకొని ఇటీవల నూతనంగా ఏర్పాటుచేసిన వైయస్సార్సీపి మండల వింగ్ అధ్యక్షులను బుక్కపట్నం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ పల్లగొర్ల కేశప్ప ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీ సత్యసాయి జిల్లా మేధావుల సంఘం అధ్యక్షులు రాచం రెడ్డి భాస్కర్ రెడ్డి వింగ్ అధ్యక్షులను ఘనంగా సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ 2029 జగనన్న ముఖ్యమంత్రి చేయాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ సైనికుల్లాగా పోరాడి ప్రజల్లోకి విస్తృతంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భావాలను ప్రజలకు చేరుకునే విధంగా ప్రతి ఒక్కరూ కృషిచేసి జగనన్నను ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రతి ఒక్కరూ అహర్నిశలు కష్టపడాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బుక్కపట్నం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ పల్లగొర్ల కేశప్ప జడ్పిటిసి గోవర్ధన్ రెడ్డి ఎంపీపీ శ్రీధర్ రెడ్డి ఎంపిటీసీలు బుక్కపట్నం మేజర్ పంచాయతీ సర్పంచ్ నాగలక్ష్మి రాజు వైఎస్ఆ ర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనంత రైతుల కష్టాలు ప్రజా ప్రతినిధులకు పట్టవా?

### - ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నా... విత్తనాలు ఇంకెప్పుడు పంపిణీ చేస్తారో?

### - వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఖరీఫ్ సీజన్.. జిల్లాలో మరో నాలుగైదు రోజుల్లో ప్రారంభమవుతున్నా... రైతులకు విత్తన కేటాయింపు.... సరఫరా చేయకపోతే... రైతులు ఎప్పుడు విత్తనాలు శుద్ధి చేసుకుని... సాగుకు ఎప్పుడు సిద్ధమవుతారని... అనంత రైతుల కష్టాలు కూటమి ప్రభుత్వ, జిల్లా ప్రజా ప్రతినిధుల పట్టవా అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి.... జిల్లా ప్రజా ప్రతినిధులకు.... సొంత వ్యాపారాలు, సంపాదన పై ఉన్న దృష్టి జిల్లా రైతుల సమస్యలు, కష్టాలు తీర్చడంపై శ్రద్ధ లేదన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న రైతులకు సబ్సిడీ విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయకపోతే .. ఇంకెప్పుడు రైతులు వ్యవసాయ పనులు, విత్తన శుద్ధి, ఎరువులు సిద్ధం చేసుకుని పంటలు వేసుకోవాలని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు ఇస్తామని హామీ వచ్చి.. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన అతిగతి లేదన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు చెప్పేదొకటి... చేసేదొకటి ఇలా ఉందన్నారు. జిల్లా మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఇంతవరకు రైతుల సమస్యలపై ఒక సమీక్ష సమావేశం చేయకపోవడం... వారికి రైతుల సంక్షేమం పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. వెంటనే కూటమి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు జిల్లా రైతులు కష్టాలు తీర్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులు తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాస్ రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

### - నగర మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులను నగర మేయర్ మహమ్మద్ వసీం ఆదేశించారు.నగర పాలక సంస్థ లోని తన ఛాంబర్ లో మేయర్ మహమ్మద్ వసీం ఎస్ఈ చంద్రశేఖర్, ఈఈ నరసింహులు, డిఈ ద్రాక్షాయణిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు డ్రైనేజీలలో పూడికతీత,వ్యర్థాలను తొలగిస్తూ ఉండాలని నగరంలో ఎక్కడా వర్షపునీరు ఇళ్లలోకి వెళ్లే పరిస్థితి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నగరానికి త్రాగునీరు అందించే సమయంలో రంగు మరీనా నీరు లేకుండా శుద్ధి చేసిన త్రాగునీరు అందించేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. అదే విధంగా చెత్త సేకరణకు నూతనంగా ట్రాక్టర్ లు ఏర్పాటు చేశామని, అన్ని ప్రాంతాల్లో చెత్త సేకరణ పూర్తి స్థాయిలో చేసి నగరంలో ఎక్కడ పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా నగరంలో వీధి దీపాలు లేవంటూ ఫిర్యాదులు వస్తున్నాయని ఏఏ ప్రాంతాల్లో ఎన్ని అవసరం అవుతాయో గుర్తించి త్వరితగతిన టెండర్లు పిలవాలని ఆదేశించారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అంకంపల్లి గ్రామానికి చెందిన ఆవుల హనుమంత రాయుడు (34) గ్రామంలో స్పీడ్ బ్రేకర్ దగ్గర ద్విచక్ర వాహనం అదుపుతప్పి డ్రైనేజీలో పడటంతో మృతి చెందిన సంఘటన అంకంపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు అంకంపల్లి గ్రామంలో హనుమంతరాయుడు కూలీ పనులు చేస్తూ జీవనం సాగించేవాడని, పని నిమిత్తం బజారుకు వెళ్ళి పని ముగించుకుని ఇంటికి తిరిగి వెళ్లే సమయంలో వేపమాను కట్ట దగ్గరసిమెంట్ రోడ్డు మీద స్పీడ్ బ్రేకర్ దగ్గర కుక్క అడ్డు రావడంతో రోడ్డు పక్కన ఉన్నటువంటి అదుపుతప్పి గోడకు తగిలి డ్రైనేజీలో పడటం జరిగింది. ఇది గమనించిన స్థానికులు కుటుంబీకులు చికిత్స నిమిత్తం కళ్యాణ దుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అతనిని పరిశీలించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందాడన్నారు. భార్య లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

## మహానాడుకు తరలిన కణేకల్ మండల నేతలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కడప జిల్లాలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడుకి కణేకల్ మండలం నుంచి టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు ఆదేశాలతో క్లస్టర్ ఇన్చార్జ్ ఆనంద్, కన్వీనర్ లాలెప్ప ఆధ్వర్యంలో నాయకులు చాంద్ భాషా, చెరువు సంఘం అధ్యక్షులు బిగి రమేష్, చంద్రశేఖర్ గుప్తా, కురువ నాగరాజు, కవిట్ల మాబు, నాగార్జున, రంగనాథ్, మారుతి, తెలుగు యువత నాయకులు మహానాడుకు తరలి వెళ్లారు.

## ఉపాధి పనుల పరిశీలన

**-ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు పార్వతి ప్రసాద్**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు పార్వతి ప్రసాదు మంగళవారం పరిశీలించారు. కనేకల్ మండలం ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఆధ్వర్యంలో ఎన్ ఆర్ జి ఎస్ కార్మికులను త్రాగునీరు, మజ్జిగ, సేద తీర్చుకోవడానికి తార్పాల నీడ ఇలాంటివి ఏమన్నా కూలీలకు అందుబాటులో ఉంచారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్వతీ ప్రసాద్ మాట్లాడుతూ పనికి పోయిన చోట ఏదైనా అనుకోకుండా ప్రమాదం జరిగితే తక్షణమే కట్టు కట్టడానికి కావలసిన వంటి మెడిసిన్స్ సౌకర్యం కూడా లేదన్నారు. ఈ కార్యక్రమంలో కనేకల్ మండల సహాయ కార్యదర్శి శర్మాస్, కనేకల్ మండల అధ్యక్షురాలు పి హసీనా, కనేకల్ మండలం కోశాధికారి లలిత, సిపిఐ పార్టీ హనుమేష్, కార్యకర్తలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్‌ను సన్మానించిన తాడిపత్రి జర్నలిస్టులు



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి మండలం లోని పులిపొద్దుటూరు గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ రమాకాంత్ రెడ్డి ని తాడిపత్రి జర్నలిస్టులు మంగళవారం ఘనంగా సన్మానించారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్లో పాల్గొని భరతమాతకు సేవలందించి. ఇటీవల స్వగ్రామానికి రావడం జరిగింది. ఆపరేషన్ సింధూరలో పాల్గొని దేశం గర్వపడేలా ఆయన చూపిన ధైర్య సాహసాలను తాడిపత్రి ప్రాంతవాసి పులి పొద్దుటూరు గ్రామానికి చెందిన రమాకాంత్ రెడ్డి పాలుపంచుకోవడం ఈ ప్రాంతానికి గర్వకారణంగా భావిస్తూ పలువురు రమాకాంత్ రెడ్డిని అభినందించారు. రమాకాంత్ రెడ్డి గత 24 సంవత్సరాలుగా ఆర్మీ జవానుగా సేవలందిస్తూ ఆర్మీలో కొనసాగుతున్నారు. ఆయన సేవలు గుర్తిస్తూ తన స్వగ్రామం పులి ప్రొద్దుటూరులోని ఆయన నివాసంలో తాడిపత్రి జర్నలిస్టులు శాలువాతోసన్మానించి జ్ఞాపిక ను అందజేశారు. ఈ కార్యక్రమంలో విలేకరులు వెంకటరామిరెడ్డి, కన్న, వినోద్, పుల్లయ్య, ఆది,కార్తీక్, నరేంద్ర, పరశురామ్, మధు, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బాలికలకు కిశోర వికాసంపై శిక్షణా తరగతులు

**కిషోర్ బాలికలకు సైబర్ నేరాల, ఆన్లైన్ భద్రత**
**వివిధ సమస్యలను ఎదుర్కోవడం పై అవగాహన సదస్సు**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :**మంగళవారం డిసిపియు ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వరి గుంతకల్లు నందు అంతోనీ కాలిని మోదీనాబాద్ నందు సూపర్వైజర్ శ్రీదేవి, పుష్పవతి, మహిళా పోలీస్ హిమబిందు అంగన్వాడీ టీచర్స్ మరియువివో లీడర్స్ మరియు కిషోర్ బాలికలు సమక్షంలో కిశోర బాలికలకు ఆత్మస్థైర్యం మరియు ఉన్న వ్యక్తిత్వం కోసం కిషోర్ బాలికలకు మనోవికాసం పెంపుదలకు సంబంధించిన అంశాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. డిసిపియు ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వరి మాట్లాడుతూ సైబర్ నేరాలు ఆన్లైన్ భద్రత మరియు వివిధ సమస్యలను ఎదుర్కోవడం బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన సదస్సు ఈనెల రెండవ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు కిశోర బాలికలకు బాలికల మనోవికాసానికి సంబంధించిన పలు అంశాలపై కిశోర బాలికలకు ఆన్లైన్ ఫోన్ వాడకం నందు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి పలు అంశాల పైన మాట్లాడడం జరిగింది. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల కలిగే అనర్థాలను గురించి వివరించడం అయినది. . సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ కిషోర్ బాలికల మనోవికాసానికి వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ఎంతో అవసరమని రక్తహీనత లేకుండా తీసుకోవలసిన పౌష్టికాహారం గురించి వివరించారు. సూపర్వైజర్ పుష్పవతి మాట్లాడుతూ సైబర్ నేరాలు మరియు ఫోన్ టాపింగ్ ఇన్స్టాగ్రామ్ మొదలైన వాటి నుంచి కలిగే అనర్థాల గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిసిపియు ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం. వెంకటేశ్వరి, సూపర్వైజర్ శ్రీదేవి, పుష్పవతి, మహిళా పోలీస్ హిమబిందు, నాగమణి అంగన్వాడి టీచర్స్, ఆశ వర్కర్స్, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతుకు పరిహారం అందించి ఆదుకోవాలి

**-వైకాపా రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షులు మేకల సిద్ధప్ప**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హంద్రీనీవా కాలువలోకి చేరిన నీటిని విస్తరణ పనుల గుత్తేదారు ఎలాంటి ముందు చూపు లేకుండా గండి కొట్టి రైతు శ్రీనివాసులు పొలంలోకి మళ్లించడంతో వేరుశనగ పంట పూర్తిగా దెబ్బతిని పనికిరాకుండా పోయిందని, బాధిత రైతును కూటమి ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని వైకాపా రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షులు, మోపిడి సర్పంచ్ మేకల సిద్దప్ప డిమాండ్ చేశారు. మండలంలోని రాకెట్ల గ్రామం వద్ద నీట మునిగిన వేరుశనగ పంటను మేకల సిద్దప్ప ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం అశోక్ కుమార్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుత్తేదారు కాలువ విస్తరణ పనులకు వర్షపు నీరు అడ్డంకిగా ఉందన్న కారణంతో పక్కనే సాగులో ఉన్న వేరుశనగ పొలంలోకి గండి కొట్టి నీటిని మళ్లించడం ఆయన బాధితరాహిత్యానికి నిదర్శనం అని గుర్తు చేశారు. ఆయన నిర్లక్ష్యం రైతు పాలిట శాపంగా మారిందని, 5ఎకరాల్లో సాగుచేసిన వేరుశనగ పంట పూర్తిగా తడిసి ముద్దయిందని, దీంతో బాధిత రైతు శ్రీనివాసులు రూ.3లక్షలకు పైగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటల పెట్టుబడికి అప్పు తెచ్చి వేరుశనగ సాగు చేశారని, పంట నీట మునగడంతో రైతు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన బాధిత రైతు శ్రీనివాసులు ను నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని వైకాపా రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షులు మేకల సిద్దప్ప కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

## బలవంతంగా మైనర్ బాలికను రెండో పెళ్లి చేసుకున్న వ్యక్తి

**-తప్పించుకుని పోలీసులను ఆశ్రయించిన బాలిక**
**-కేసు నమోదు చేసి, విచారణ చేపట్టిన పోలీసులు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మైనర్ బాలికను 42 ఏళ్ల వ్యక్తి బలవంతంగా రెండో పెళ్లి చేసుకున్న సంఘటన రాయదుర్గం నియోజకవర్గం గుమ్మగట్ట మండలం, పూలకుంట గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కూలి పనులు చేసుకుని పట్టణంలో జీవనం సాగించే దంపతులకు ఇద్దరు కూతుళ్లు. అందులో పెద్ద కుమార్తెకు పెళ్లి చేయగా భర్త మృతి చెందడతో పుట్టింటిలో ఉంది. రెండో కుమార్తె (17) మైనర్ ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితులను ఆసరాగా తీసుకున్న పూలకుంట గ్రామానికి చెందిన రామాంజినేయులు మైనర్ బాలికను వివాహం చేసుకోవడానికి సిద్ధపడ్డాడు. అతడి భార్య రెండేళ్ల క్రితం మృతి చెందింది. అతడికి 19 ఏళ్ల కుమారుడు మరియు పెళ్లీడుకు వచ్చిన కుమార్తె ఉన్నారు. రామాంజినేయులు బాలిక తల్లిదండ్రులను భయపెట్టి ఏప్రిల్ 16వ తేదీన బాలికకు ఇష్టం లేకపోయినా కుమారుడి పెళ్లిలోనే బలవంతంగా తాళి కట్టాడు. అనంతరం గుమ్మగట్ట మండలం పూలకుంటకు తీసుకెళ్లాడు. అతడి వేధింపులు భరించలేని బాలిక రెండు రోజులకే పుట్టింటికి చేరింది. ఈనెల 24వ తేదీన రామాంజినేయులు బాలిక ఇంటికి వెళ్లి ఆమె తల్లిదండ్రులు, అక్కపై దౌర్జన్యం చేసి బాలికను బలవంతంగా వాహనంలో ఎత్తుకెళ్లాడు. రెండు రోజులపాటు ఇష్టారాజ్యంగా కొట్టాడు. దెబ్బలతో బాధ పడిన బాలిక ఆదివారం రాత్రి తప్పించుకుని స్థానికుల సహాయంతో జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరినట్లు తెలిపారు. తనకు జరిగిన అన్యాయంపై ఎస్పీకి పిర్యాదు చేయగా జిల్లా ఎస్పీ ఆదేశాల తో, బాలిక పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు అర్బన్ సీఐ జయానాయక్ తెలిపారు.

## ఎన్ సి సి క్యాడెట్లకు వికసిత్ భారత్ 2047పై అవగాహన



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి వద్ద ఉండే ఎన్ సి సి నగర్లో మంగళవారం సుమారు 500 మంది ఎన్ సి సి క్యాడెట్లకు వికసిత్ భారత్ 2047 పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా క్యాంప్ కమాండెంట్ ఎంఎస్ కుల్ కర్ణి మాట్లాడుతూ క్యాడెట్లకు వ్యక్తి వ్యక్తిత్వ వికాసం, క్విజ్, వ్యాసరచన, స్లొగన్స్ తదితర వాటిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. 6. ఆంధ్ర బెటాలియన్ లో భాగంగా ఈ సంవత్సరం మొదటి క్యాంపుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 25.05.2025 నుండి 31.05.2025 వరకు ఈ ఎన్ సి సి క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ టి.పావని, థర్డ్ ఆఫీసర్ ఎస్.నవీన్ కుమార్, ఎం.ఎం.డి ముధస్సర్, ఎం.సంతోష్, హవల్దార్ చిట్టిబాబు, బల్ బీర్ సింగ్, కైలాస్ బంకర్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై కిశోర బాలికలకు అవగాహన

### – హాజరైన సిడిపిఓ నాగమల్లేశ్వరి, సూపర్వైజర్ శంకరమ్మ.



మడకశిర మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని 12వ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం సిడిపిఓ నాగమల్లేశ్వరి ఆధ్వ ర్యంలో సైబర్ నేరాలు అదేవిధంగా ఆన్లైన్ భద్రతపై కిషోరి బాలికలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా సిడిపిఓ నాగమల్లేశ్వరి మాట్లాడుతూ, ఇంటర్నెట్ పరిచయం అదేవిధంగా ఆన్లైన్ చాటింగ్ వంటి వాటికి పిల్లలు దూరంగా ఉండాలని అదేవిధంగా ఆన్లైన్లో వ్యక్తిగత సమా చారాన్ని గోప్యంగాఉంచుట చెడు భాష మాట్లాడుట వంటి అంశాలపై ఆమె బాలికలకు వివరించారు. సైబర్ నేరాలపై ఆమె బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగమల్లేశ్వరి, సూపర్వైజర్ శంకరమ్మ, మహిళా పోలీస్ రూప, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓబులాపురం మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ఓబులాపురం గ్రామ సమీపంలో వెలసిన మహాలక్ష్మి అమ్మవారు ఆలయంలో అమావాస్య మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి గంగపూజ, గోపూజ, కుంకుమార్చన, ప్రత్యేక హెూమాలు తదితర విశేషమైనటు వంటి పూజలు నిర్వహించినట్లు ఆలయ ఆశ్రమ అధిపతి రఘు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం భక్తులకు అన్నసంతార్పణ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు..

## పోలేవాండ్లపల్లిలో వైద్య శిబిరం



నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని పి. కొత్తపల్లి పంచాయతీ పోలేవాండ్లపల్లి లో సిహెచ్ఓ రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా పోలే వాండ్ల పల్లి లో ఇంటింటా కలియ తిరుగుతూ సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం తో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ నియమాలు పాటించాలని, జలుబు, దగ్గు, జ్వరం వస్తే వెంటనే ఆశా కార్యకర్తల ను సంప్రదించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు వచ్చి వైద్యాధికారిణి సంప్రదించాలని సూచించారు. శిబిరంలో పలువురికి బీపీ, షుగర్, పరీక్షలు నిమిత్తం రక్తనమూలాలు సేకరించారు. పదిమంది మైనర్ ఎలిమెంట్స్ చిన్న రుగ్మతలకు మందులు అందించడం జరిగింది. కార్యక్రమంలో సూపర్వైజర్లు సుధా కర్, ఏఎన్ఎం ఈశ్వరమ్మ, ఎమ్మెల్యే ఎస్పీ గాయత్రి, ఆశా కార్యకర్త సునీత, గ్రామ ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

## యోగాతోనే మానసిక ప్రశాంతత

పామిడి, మేజర్ న్యూస్: యోగాతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయూష్ వైద్యాధికారిణి జీ కృష్ణవేణి పేర్కొన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురష్కరించుకొని స్థానిక సరస్వతీ విద్యా మందిరం పాఠశాలలో ఈ నెల 28వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకూ మండల స్థాయిలో యోగాపై శిక్షణా తరగతులు ఉంటాయన్నారు. జూన్ 4వ తేదీ నుంచి 16వ తేదీ వరకూ గ్రామీణ ప్రాంతాల్లో శిక్షణా తరగతులు ఉంటాయన్నారు. యోగా ట్రైనర్స్ సంధ్యా, రేవతి శిక్షణ ఇస్తార న్నారు. ఈ శిక్షణ తరగతులను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు

## మహానాడుకు బయలుదేరిన తెలుగు తమ్ముళ్లు

పామిడి, మేజర్ న్యూస్: కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడుకు మంగళవారం తెలుగు తమ్ముళ్లు బయలుదేరారు. స్థానిక ప్రభుత్వాసుపత్రి వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి నినాదాలు చేస్తూ ప్రత్యేక వాహనాలలో పయనమయ్యారు. మూడు రోజుల పాటు తెలుగు వారి పండుగని వారు పేర్కొన్నారు. తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మా ర్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, ఎంపీటీసీ మాజీ సభ్యులు జింకల సంజీవకుమార్, నల్లబోతుల శ్రీనివాసులు, విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్న గారి కుమార్, నాయకులు బొమ్మా మోహన్ కృష్ణ, రంగస్వామియాదవ్, సు కప్ప, చీమల రాము, ఆంజనేయులు, రఘు, మోహన్రెడ్డి, రాజు తదితరులు తర లివెళ్లారు.



## పదోన్నతుల్లో ఎస్సీ ఎస్టీ స్కూల్ అసిస్టెంట్లకు అన్యాయం..

### – రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోతే ఎలా..?



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా విద్యాశాఖలో జిల్లా పరిషత్ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్ల లో ఎస్సీ ఎస్టీ స్కూల్ అసిస్టెంట్లకు అన్యాయం జరిగిందని, జీవో నెంబర్ 2 ప్రకారం రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా అన్యాయంగా ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు నిర్వహించాలని చూస్తున్నారు. తాజాగా 360 మంది స్కూల్ అసిస్టెంట్లను వెరిఫికేషన్ కోసం పిలిచిన విద్యాశాఖ ఎస్సీ, ఎస్టీల గురించి ఎలాంటి ప్రస్తావన చేయకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఎల్లన్న, రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ హెచ్ రామచంద్ర అన్నారు. 2023లో హెడ్మాస్టర్లు ఎంఈఓ 2 లు గా కన్వర్షన్ కావడం జరిగిందని, ఆ వెంటనే రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారము ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయ పోస్టులను ఫిలప్ చేయడం కూడా జరిగిందన్నారు. కానీ ప్రస్తుతం జరుగుతున్న 120 పోస్టుల పదోన్నతులలో ఎస్సీ, ఎస్టీలకు ఆడి క్యా సి పూర్తి అయిందని విద్యాశాఖ వర్గాలు నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం సబబు కాద న్నారు. కాబట్టి కూటమి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ పక్షాన నిలబడే ప్రభుత్వం అయినందున వెంటనే ఈ అంశం పైన దృష్టి సారించి, ఎంఈఓ 2 పోస్టు వేరే కేటగిరీకి చెందినది అయినందువలన వాటిని కౌంట్ చేయకుండా 120 ప్రధానోపాధ్యాయుల పోస్టుల్లో రూల్ రిజర్వేషన్ ప్రకారం రావలసిన 25 పోస్టులను ఎస్సీ ఎస్టీ స్కూల్ అసిస్టెంట్లకు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రిజర్వేషన్ పరిరక్షణ కమిటీ జీవీ ఉజ్వల్, ఎస్సీ ఎస్టీ ఫోరం రామాంజనేయులు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నరేష్ పాల్గొన్నారు.

## డ్రోన్ నిఘాతో అసాంఘిక కార్యకలాపాలకు చెక్..

### – సీఐ శివ రాముడు



ముదిగుబ్బ ,మేజర్ న్యూస్: అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి, శాంతిభద్రతల పరిరక్షణ ఆధునిక సాంకేతిక విధానం లో డ్రోన్ల ద్వారా పట్టణ స్టేషన్ పరిధిలో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టినట్లు పట్టణ సీఐ శివ రాముడు తెలిపారు. జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు మంగళ వారం ముదిగుబ్బ అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముదిగుబ్బ టౌన్, చుట్టుపక్కల ప్రాంతాల్లో డ్రోన్ కెమెరా ల ద్వారా తనిఖీలు నిర్వహిం చడం జరిగిందన్నారు. బహిరంగ మద్య పానం, జూదం, పేకాట, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని నియంత్రిం చడానికి డ్రోన్ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. డ్రోన్ కెమెరాల పరిరక్షణ ద్వారా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకోవడం, అనుకోని ఉపద్రవాలు, ప్రమాదాలు సంభవించిన సంబంధిత ప్రాంతాన్ని సత్వరమే గుర్తించి నివారణ, తగు ముందస్తు చర్యలు తీసుకోవడా నికి అవకాశం ఉంటుందన్నారు. మారుమూల ప్రాంతా లలో, కొండగుట్టల నడుమ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించడం సులు వుగా ఉంటుందని తెలిపారు. ఒకచోట నుండి చుట్టుపక్కల ప్రాంతాలను పర్యవేక్షించడానికి వీలు కలుగుతుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలతో పాటు అనుకోని ఉపద్రవాలను అడ్డుకోవడానికి ఎంతో అవకాశం ఉంటుంది అన్నారు. ప్రస్తుత వర్షాకాల ఆరంభంలో యోగి వేమన రిజర్వాయర్ లోకి వచ్చి నీటి వరద గుర్తించడానికి, ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా యుద్ధ ప్రాతిపదికన నీటిని క్రింది ప్రాంతాలకు విడుదల చేసిన ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు హెచ్చరికలు చేసే అవకాశం కలుగుతుందన్నారు. ముదిగుప్ప పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆధునిక సాంకేతిక విధానాల ద్వారా శాంతి భద్రతల పర్యవేక్షణ, నేరాల నియంత్రణకు అవకాశం ఉంటుందని తెలిపారు. కార్య క్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## నారీ"మణులు"!!

మొదటి పేజీ తరువాయి

రాజకీయ ప్రవేశానికి పచ్చ జెండా ఊపినట్లు కనబడుతుంది. పార్టీ కార్యక్రమాలకే తెలుగు మహిళలు పరిమితం కాకుండా మహిళా శక్తిని ఆంధ్రప్రదేశ్ అంతటా చాటేలా తెలుగుదేశం పార్టీపై చిత్తశుద్ధి, పార్టీ బలోపేతం కోసమే అంకితభావంతో పనిచేసే పోరాట పటిమ కలిగిన మహిళ నాయకురాళ్ల కోసం మహిళా కమిటీలో ఆహ్వానానికి సరికొత్త అన్వేషణ సాగిస్తున్నారని తెలిసింది.

### పాతవారి స్థానాలకు కొత్తవారు?

అనంతపురం తెలుగుదేశం పార్టీలో జిల్లా మహిళ అధ్యక్షురాలుగా మాజీ మేయర్ మదమంచి స్వరూప , అనంత నగర కేంద్రం మహిళ అధ్యక్షురాలిగా విజయశ్రీ, లతోపాటు రాష్ట్ర మహిళా కమిటీలో స్వప్న, అనంత నగరంలో మరి ముఖ్యంగా వడ్డే భవాని, తేజస్విని, వసుంధర సుజాతమ్మ గౌసియా రాములమ్మ కవిత ఇలా ఎందరో తెలుగు మహిళలు తెలుగుదేశం పార్టీ కోసం పనిచేస్తున్నారు. వీరందరికీ ఒక ఎత్తు అయితే ఇటీవల అనంతనగరంలో మొదటి రోడ్డు చరిత పేరు ఎక్కువగా వినపడుతోంది. జిల్లా మహిళ అధ్యక్షురాలిగా మదమంచి స్వరూప, నగర మహిళ అధ్యక్షురాలి గా విజయశ్రీ కొన్ని సంవత్సరాల నుండి సుధీర్ఘకాలంగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం వీరు సైతం ఈ క్యాడర్ కాకుండా మరో ఉన్నతమైన కేడర్లో పనిచేయాలని ఆశిస్తున్నట్లు తెలిసింది. అయితే ప్రస్తుతం జిల్లా మహిళా అధ్యక్షురాలు,నగర మహిళా అధ్యక్షురాలు స్థానాలకు చాలామంది తెలుగు మహిళలు పోటీ పడుతున్నట్లు తెలిసింది. అయితే వీరిలో ఎవరికి ఆ పదవి వరిస్తుంది అన్నది యువనేత నారా లోకేష్ చేతిలో ఉన్నది అన్నది సుస్పష్టం. ఆ యువనేత మదిలోను పార్టీపై ఎక్కువ మక్కువ కలిగి పోరాటపటిమ కలిగిన తెలుగు మహిళలకు అవకాశం కల్పిస్తారనే వాదనలు వినిపిస్తున్నాయి.



### ఎవరీ చరిత?

ఆ కుటుంబం జెండా అజెండా మొదటి నుండి తెలుగుదేశమే. మధ్యతరగతి కుటుంబానికి చెందిన కష్టపడే తత్వం వారిది. అయితే మొన్నటి వరకు బాహ్య ప్రపంచానికి కాకుండా లో లోపల శక్తికి మించి పార్టీ గెలుపు కోసం పని చేశారు. ఆ యువ మహిళ లోని పోరాటపటిమా, తెలుగు మహిళల్లో చైతన్య పరిచే సద్గుణాలను తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు గుర్తించినట్లుగానే కనబడుతోంది. మంచితనం, అందరిని కలుపుకొని పోయే తత్వం. విద్యావంతురాలైన ఆ చరితకు ప్రస్తుతం తెలుగు మహిళా కమిటీలో పెద్దపీట వేయాలనే ఆలోచనలో పలువురు తెదేపా అనంత అధినేతలు ఉన్నట్లు తెలిసింది. అయితే ఆమెకు నగర పదవి దక్కుతుందా, లేక జిల్లాకా, లేదా రాష్ట్ర కమిటీకి పంపిస్తారు అన్నది స్పష్టంగా తెలియాల్సి ఉంది. అయితే ప్రస్తుతం అనంతనగరంలో ఈమె పేరు ప్రముఖంగా వినపడుతూ ఉండడం విశేషం. ఇటీవల అనంతపురం జిల్లాకు వచ్చిన యువనేత సైతం తెలుగు మహిళలు పార్టీలో పని చేస్తున్న తీరును పరిశీలించినట్లు తెలిసింది. యువనేత పరిశీలనలోనూ చరితతో పాటు వడ్డే భవాని, స్వప్న, తేజస్విని తదితర తెలుగు మహిళల పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. మరి పార్టీలో నిజంగా పనిచేస్తున్న ఎవరెవరు తెలుగు మహిళలకు ఎవరెవరి ప్రజాప్రతినిధుల ఆశీస్సులతో కమిటీలో స్థానం లభిస్తుంది అన్న విషయం మాత్రం మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే.

# మలేరియాను అరికడదాం..

## – జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో మలేరియాను పూర్తి స్థాయిలో అరికడదామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఉమ్మడి జిల్లాలోని హెల్త్ అసిస్టెంట్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 216 మంది హెల్త్ అసిస్టెంట్లను ఆయా ప్రాంతాలలో మలేరియా ప్రబలకుండా చేపట్టాల్సిన చర్యలలో భాగంగా వారిని సచివాలయాలకు కేటాయించడం జరిగిందని ఆమె తెలిపారు. వారికి సచివాలయాల పరిధిలో మలేరియాను పూర్తిగా రూపుమాపేందుకు బుధవారం నుంచి ప్రణాళిక బద్ధంగా వారు తమ ప్రత్యేక విధులను నిర్వహించాల్సి ఉంటుందని ఆమె తెలిపారు.

# పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దద్దుకుంట శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: పుట్టపర్తి మాజీ ఎంఎల్ఏ దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని వైఎస్ఆర్సిపి రాష్ట్ర నేత తలమర్ల సంజీవరెడ్డి ఎనుములపల్లి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంచిపెట్టారు అదేవిధంగా పుట్టపర్తి వృద్ధాశ్రమంలో భోజనాలు ఏర్పాటు చేశారు గతంలో 175 చెరువులను నీటితో నింపటానికి జీవో తీసుకువచ్చిన ,ఫోర్ లైన్ రోడ్డు ముదిగుబ్బ నుంచి కొడకొండ చెక్పోస్ట్ వరకు మంజూరు చేయడం గురించి గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు మంజూరు చేయించిన ఘనత శ్రీధర్ రెడ్డి కే దక్కుతుందని సంజీవరెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో నేతలు విజయభాస్కర్ రెడ్డి ఆంజనేయులు పాల్గొన్నారు

# జేఎన్టీయూఏలో పండిట్ నెహ్రూ వర్ధంతి...



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని పరిపాలన భవనములో నిర్వహి చారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రములో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, ఉపకులపతి ఓ ఎస్ డి ఆచార్య ఎన్. దేవన్న, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య తో పాటు యూనివర్సిటీ ఉన్నతాధికారులు నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు మాట్లాడుతూ.. సాంకేతిక రంగం అబివృద్ధి చెందినప్పుడు దేశం అబివృద్ధి సాధిస్తుందని దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రు అన్నారని, ఆ దిశగా అందరు ప్రయత్నం చేయాలని తెలిపారు. పరిశోదనాత్మకంగా ఆలోచించినప్పుడు నూతన ఆవిష్కరణలకు అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి అద్వర్యంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు ళ్ళ అర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత విద్యా వ్యవసాయ శాస్త్ర సాంకేతిక రంగాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధించడంలో బలమైన పునాదులను నిర్మించడంలో జవహర్ లాల్ నెహ్రూ కృషిని విశేషమని కొనియాడారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య పి.ఆర్. భానుమూర్తి, ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ, ఆచార్య వైశాలి ఘోర్పడే, ఆచార్య పి. సుజాత, ఆచార్య జి. ప్రశాంతి, ఆచార్య పద్మ సువర్ణ, ఆచార్య ఆర్. కిరణ్మయి, ఆచార్య నాగ ప్రసాద్ నాయుడు, ఆచార్య బి. దుర్గా ప్రసాద్, ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి, ఆచార్య వి.బి. చిత్ర, ఆచార్య సి. శోభా బిందు, ఆచార్య ఎ.పి. శివకుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, ఆచార్య దిలీప్ కుమార్, డాక్టర్ ఎం. అంకారావు, ఆచార్య శంకర్ శేఖర్ రాజు, పి ఆర్ ఓ డాక్టర్ బి. ఓం ప్రకాష్, ఫైనాన్స్ ఆఫీసర్ శిరాజుద్దిన, డి ఆర్ లు, ఏ ఆర్ లు భోధన, భోధనేతర సిబ్బంది అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆ బోరుకు నెలలో నాలుగు సార్లు మరమ్మతులు

## – తెగని నీటి సమస్య...

పుట్టపర్తి. మేజర్ న్యూస్: పుట్టపర్తి మున్సిపాలిటీలోని ఐదవ వార్డులో కల బోరుకు నాలుగు సార్లు మరమ్మత్తు జరిగిన, అక్కడ నీటి సమస్య పరిష్కారం కాలేదు. వివరాలలోకి వెళితే పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డులో కల గోవిందపేట, కుమ్మరపేట, పడమర మూడవ, నాలుగవ క్రాస్, పెప్సీ గోడౌన్, క్యాంటీన్ వెనుక ప్రాంతాలలో నీటి సమస్య అధికం అయింది. పట్టణంలోని నాగుల కట్ట వద్ద ఉన్న బోరు నుంచి పలు ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతుండగా, ఈ బోరు తరచూ మరమ్మతులకు గురవుతోంది. గత నెల 26వ తేదీ నుంచి ఇప్పటివరకు ఈ బోరు నాలుగు సార్లు మరమ్మత్తుకు గురికావడం గమనార్హం. బోరు లోని మోటారు కాలిపోయిన ప్రతిసారి దాదాపు 5 రోజులు పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు నీటి సరఫరా నిలిచిపోతుంది. నాగుల కట్ట వద్ద కల బోరు నెల రోజుల పరిధిలో నాలుగు సార్లు కాలిపోగా ఈ ప్రాంత వాసులకు దాదాపు 20 రోజులపాటు మంచినీటి సరఫరా జరగలేదు. బోరు లోని మోటారు తరచూ మరమ్మత్తుకు గురవుతుండగా పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాల్సిన మున్సిపాలిటీ అధికారులు తూతూ మంత్రంగా రిపేరీలు చేయిస్తూ వదిలి వేస్తున్నడంతో తరచూ నీటి సమస్య తలెత్తుతోంది. కొంతమంది అధికారుల అలసత్వం, అవినీతి వంటి కారణాలవల్ల పట్టణంలో తరచు ఏదో ఒక ప్రాంతంలో నీటి సమస్య తలెత్తుతూనే ఉన్నప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో నియంత్రించడానికి అధికారులు దృష్టి సారించకపోవడంపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మోటార్ల పునరుద్ధరణ పేరుతో అధికారులు ఇష్టారాజ్యంగా బిల్లులు చేసుకుంటున్నారన్న విమర్శలు వస్తున్నాయి.



### మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యపై ఆ ప్రాంతవాసులు కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. నెల రోజుల వ్యవధిలో బోరులోని మోటారు నాలుగుసార్లు మరమ్మతుకు గురైందని, అధికారులు ఏ విధంగా రిపేరు చేయిస్తున్నారో అర్థం కావడం లేదంటూ మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద మహిళలు ఆందోళనకు దిగారు. నెల రోజుల వ్యవధిలో 20 రోజులపాటు తమకు నీటి సరఫరా చేయడం లేదని, తాము ఎలా జీవించాలి అంటూ అధికారుల వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన క్రాంతి కుమార్ కు మహిళలు తమ బాధను వ్యక్తం చేశారు. ఐదవ వార్డులో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విన్నవించారు. ఈ విషయంపై కమిషనర్ మాట్లాడుతూ నీటి సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు చేపడతానని, తరచూ సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు.

# యోగాపై అవగాహన ర్యాలీ




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21 ,2025 .)కార్యక్రమం లో భాగంగా "యోగాంధ్ర " మాసోత్సవం కార్యక్రమం 7 రోజు యోగా పై ప్రజల అవగాహన కోసం ర్యాలీ నిర్వహించడం జరిగింది .ఈ ర్యాలీ కారక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి,యోగ నోడల్ అధికారి డా ఈ బి దేవి ప్రారంభించారు ,ఈ ర్యాలీ అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ నుండి సప్తగిరి సర్కిల్ శ్రీకంఠం సర్కిల్ మీదుగా తిరిగి ఆర్ట్స్ కళాశాల కు చేరుకోవడం జరిగింది , ర్యాలీ లో పాల్గొన్న ర్యాలీ అమాంతం అనేక స్లోగన్స్ ఇవ్వడం జరిగింది ముఖ్యంగా – సంపూర్ణ ఆరోగ్యం యోగతో సాధ్యమని , ?యోగచేయండి ఆరోగ్యంగా ఉండండి ,అంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ కొనసాగించారు. ఈసందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి , యోగాంధ్ర కార్యక్రమం జిల్లా నోడల్ అధికారి డా ఈ బి దేవి యోగ యొక్క ప్రాముఖ్యత గూర్చి యోగ లో పాల్గొన్న వారికి తెలియపరిచారు . అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల ఆదేశాలు మేరకు "యోగ ఫర్ వన్ ఎర్త్ , వన్ హెల్త్ "అన్న నినాదం యోగాఫర్ సెల్ఫ్ అండ్ యోగ ఫర్ సోసైటీ"అన్న లక్ష్యం తో ఈ నెల మే 21 తేదీ నుండి జూన్ 21 అంతర్జాతీయ యోగ దినోస్తావం వరకు జిల్లా యందు ప్రతి రోజు జిల్లా వ్యాప్తంగా యోగ తరగతులు వివిధ ప్రాంతాలలో నిర్వహించడం జరుగుతుందని అలాగే యోగ ద్వారా అనేక రకాల జబ్బులను ముందుగానే నివారించుకోవడం జరుగుతుందని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా యోగ చేసుకోవాలని దీని వలన మానసిక మరియు శారీరక ఆరోగ్యం పొందడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆయుష్ జిల్లా అధికారి డా రాంకుమార్ , డా లల్యా నాయిక్,, ఎన్ సి డి డా నారాయణస్వామి ,యోగ మాస్టర్లు గురురాజ రావు , కృష్ణవేణి ,చలపతి , డిపి ఆర్ఓ గురుస్వామి శెట్టి ,డెమో త్యాగరాజ్ , ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ , కిరణ్ ,జిల్లా స్పోర్ట్స్ అధికారి అనిల్ ,ఐ యంఎ, డా మురళి కృష్ణ , డా శ్రీనాథ్ , ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ , ఐసిడిఎస్ శ్రీదేవి , వివేకానంద యోగ కేంద్రం దివాకర్ ,ఆంజనేయులు , రాజశేఖర్ ,బ్రహ్మకుమారీ లు, ఆర్టాఫ్ లివింగ్,నర్సింగ్ కాలేజీల విద్యార్థులు , పాల్గొన్నారు.

## విధులకు డుమ్మా కొట్టి..

# క్రికెట్ టోర్నీలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్

## – ఇష్టానుసారంగా సచివాలయ ఉద్యోగుల పనితీరు ü– ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కారణమా..?




గాండ్లపెంట, మేజర్ న్యూస్ : ప్రజలకు సత్వర సేవలు అందించాలని ప్రభుత్వం గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే అందులో పని చేసే ఉద్యోగులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పాపం గడుపుకుం టున్నారు. మండల కేంద్రంలోని సచివాలయంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ మంగళవారం విధులకు డుమ్మా కొట్టి కత్తి వారిపల్లి వద్ద జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొన్నాడు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ విధులకు డుమ్మా కొట్టి క్రికెట్ ఆడడం పై తీవ్ర విమర్శలు గుప్పించారు. మండల కేంద్రంలో ఉన్న సచివాలయ ఉద్యోగులు విధులను పట్టించుకోకుండా ఇలా వ్యవహరించడం సిగ్గుచేటుగా ఉంది. మండల కేంద్రంలోని సచివాలయ ఉద్యోగి ఇలా ఇష్టానుసారంగా విధులకు డుమ్మా కొట్టడం చోటు చేసుకోగా... మారుమూల గ్రామాల సచివాలయ ఉద్యోగులు ఎలా పనితీరు ఉంటుందో అంటూ ప్రజలు చర్చించుకోవడం జరిగింది. అదే విధంగా గత రెండు రోజులుగా సచివాలయ హాజరు పట్టికలో పలువులు సచివాలయ ఉద్యోగులు కూడా సంతకాలు కూడా చేయలేదు. బాధ్యతగా వ్యవహరించాల్సిన ప్రభుత్వ ఉద్యోగు లే ఇలా విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండల కేంద్ర వాసులు సచివాలయ ఉద్యోగుల పనితీరుపై తూర్పారబట్టారు. మండల ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో సచివాలయాల ఉద్యోగులు ఇలా ఇష్టాను వ్యవహరిస్తున్నారని పలువురు వాపోయారు. ఈ విషయమే ఎంపీడీవో వెంకట రమణారెడ్డిని ఫోన్ ద్వారా వివరణ కోరగా.. సచివాలయంలో విచారణ చేపట్టి వారిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# వచ్చే మహానాడుకు వైసీపీ మొత్తం ఖాళీ అవుతుంది

-మహానాడు కార్యక్రమం సందర్భంగా పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్
-లోకేష్ నా తెలుగు కుటుంబం కార్యక్రమం ప్రజలు, కార్యకర్తల నుంచే వచ్చింది
-రాప్తాడు, ధర్మవరం నుంచి మహానాడుకు తరలిన కార్యకర్తలు



రామగిరి మేజర్ న్యూస్ వచ్చే మహానాడుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనేది మొత్తం ఖాళీ అవుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. కడప కేంద్రంగా మంగళవారం ప్రారంభమైన మహానాడు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల నుంచి ముఖ్యనాయకులంతా మహానాడుకు బయలుదేరి వెళ్లారు. సహచర ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులతో సునీత, శ్రీరామ్ మహానాడులో పాల్గొన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రసంగాల అనంతరం వారు మీడియాతో తమ అభిప్రాయాలను పంచుకున్నారు. కడపలో తొలిసారి జరుగుతున్న మహానాడుతో వైసీపీలో వణుకు ప్రారంభమైందన్నారు. మా పార్టీ విధి విధానాలు.. ప్రజల కోసం ఏం చేస్తున్నాం.. గత ఐదేళ్లలో ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నాం వంటి అంశాలను చంద్రబాబు, నారా లోకేష్ లు స్పష్టంగా తెలియజేశారన్నారు. గత ఐదేళ్లలో తప్పులు చేసిన వారు, తప్పుగా వాగిన వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఇప్పటికే కొందరికి చట్టప్రకారం దండన పడుతోందన్నారు. మరోవైపు నారా లోకేష్ ప్రకటించిన ఇది నా తెలుగు కుటుంబం కార్యక్రమం గురించి స్పందించారు. లోకేష్ ప్రకటించిన ఆరు శాసనాలు ప్రజల నుంచి, పార్టీ కార్యకర్తల ఇచ్చిన స్ఫూర్తి నుంచి వచ్చాయన్నారు. రానున్న రోజుల్లో వీటిన్నింటినీ చేతల్లో అమలయ్యేలా లోకేష్ చూపిస్తారని.. ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ స్పష్టం చేశారు.

## రాక్ గార్డెన్ ఏర్పాటుకు స్థల పరిశీలన



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలో రాక్ గార్డెన్ ఏర్పాటుకు అధికారులు పరిశీలించారు. వారు పోతు కుంట కాలనీలో మంగళవారం రాక్ గార్డెన్ ఏర్పాటుకు ఏపీ మెడికల్ అండ్ ఆరోమాటిక్ ప్లాంట్స్ బోర్డ్ సీఈఓ చంద్రశేఖర్, ఆర్డీఓ మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీశ్‌బాబు పరిశీలించారు. అధికారులు మాట్లాడుతూ...రాక్ గార్డెన్ ఏర్పాటుతో ధర్మవరం మరింత పచ్చదనంతో నిండిపోతుంది. ప్రత్యేకంగా వైద్య, సుగంధ మెక్కల ప్రదర్శనతో ఈ తోటను ప్రజలకు ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడేలా కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ఆరోగ్యవంతమైన జీవనశైలిని అందించడమే కాక, పర్యాటక ఆకర్షణగా మారుతుందన్నారు.

## కాలభైరవ స్వామి ఆలయంలో అమావాస్య పూజలు



ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్: పట్టణంలోని చక్రవర్తి థియేటర్ ఎదురుగా స్వయం భువు కాలభైరవస్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా కూష్మాండ దీ పోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజారి ధనుంజయ ఆధ్వర్యంలో రెం దురోజులపాటు అమావాస్య పూజలు జరిగాయి. అమావాస్య గడియల్లో ఆలయంలో పూజారి దోష నివారణ పూజలు చేశారు. స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ప్రదోషకాలం, అమావాస్య గడియల్లో కూష్మాండ దీ పోత్సవాన్ని ప్రారంభించారు. పట్టణంతోపాటు పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి దీపోత్సవంలో ఉన్నారు. భైరవుని ఎదుట గుమ్మడికాయపై దీపాలు వెలిగించారు. పూజలు అనంతరం దంపతుల పెద్దవడుగూరుకు దిన రామలింగ ఆచారి పెద్దఎత్తున అన్నదానం చేశారు. అలాగే కం కణధార కార్యక్రమం కూడా కొనసాగుతోంది. స్వామి ఎదుట ఉంచి పూజించిన బూడిద గుమ్మడికాయలు ఇంటికి కొబ్బరికాయలు కడితే నరదిష్టి, ఇతర దిష్టి దోషాలు తొలగిపోయి అంతా మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం.

## మహానాడుకు తెలుగు నేతల పయనం.. ఉత్సాహంగా పార్టీ శ్రేణులు



తాడిమర్రి మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక మహానాడుకు హాజరయ్యేందుకు తెలుగు తమ్ములు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా తెదెపా మండల కన్వీనర్ కూచి రాము ,టి ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు ముగిమడుగు హర్షవర్ధన్ లు మాట్లాడుతూ అధినేత చంద్రబాబు నాయుడుతో సహా సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య కార్యకర్తలు ఉదయం నుంచే మహానాడుకు రానున్నారు అని . ఈసారి మహానాడులో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ఎన్నికల వ్యూహాలు, ప్రజా సమస్యలపై కీలక చర్చలు జరిగే అవకాశం ఉంది. నేతలు తరలివెళ్లడంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. అని తెలుగుదేశం పార్టీ మహానాడు కడప లో మూడు రోజులు జరగనున్న నేపథ్యంలో, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహానాడు వేదికకు చేరుకున్నారు. మహానాడును విజయవంతం చేయడానికి పార్టీ అధిష్టానం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది అని తెలిపారు . మండల కేంద్రం నుంచి తెదెపా మండల నాయకులు ముంటిమడుగు వినోద్ కుమార్ ఎర్రమళ్ళ భాస్కర్ గౌడ్ పల్లె పకీర రెడ్డి దాసరి నాగేంద్ర, గణేష్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్లారు.

## ప్రవేశ పరీక్షల్లో సత్తా చాటిన వైటి రెడ్డిపల్లి విద్యార్థులు



రొద్దం, మేజర్ న్యూస్ : గత నెలలో జరిగిన 5వ తరగతి ప్రవేశ పరీక్షల్లో వైటి రెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన శ్రీలత 100కి 85 మార్కులు సాధించి ఎంజెపిపిపి గురుకుల పాఠశాల టేకులోడుకు ఎంపిక అయింది. జీవిత 68మార్కులు ఎంజెపి గుడిబండ పాఠశాలకి, నందిష్ నాయక్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల తనకల్లుకు, జీవితా బాయి అంబేద్కర్ గురుకుల పాఠశాల హిందూపురం కి ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయులు మారుతి తెలియజేశారు. విద్యార్థులు ప్రవేశ పరీక్షల్లో సీట్లు సంపాదించడానికి ప్రత్యేక శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు మారుతి, తేజ లను తల్లితండ్రులు, గ్రామ ప్రజలు అభినందించారు.

## సబ్సిడీ విత్తన కాయలు సకాలంలో పంపిణీ చేయాలి

-సిపిఐ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ప్రారంభ మై తొలకరి వాహనలు కురుస్తున్న రైతాంగానికి అవసర మైన సబ్సిడీ విత్తనకాయల పంపిణీ నేటికీ ప్రకటించకపోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యాన్ని చాటుతోందని సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రతి ఏటా అతి వృష్టి, అనావృష్టిల కారణంగా పంట సాగు చేస్తున్న నష్టపోతున్న రైతాంగానికి ఉత్తర కాయలు కొనుగోలు చేయడం భారంగా మారుతోందని, ప్రభుత్వం సబ్సిడీ ధరలపై అందించి విత్తనాలు రైతులకు కొంత ఊరట కల్పిస్తున్నాయని, ప్రస్తుతం ఖరీఫ్ కు అవసరమైన సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీ పై ప్రభుత్వం నేటికీ ఉదాసీనత అవలం బిస్తోందన్నారు. గతంలో మే మాసం చివరి నాటికి సబ్సిడీ విత్తన కాయలు పంపిణీ చేపట్టడం జరిగేదన్నారు. నేటికీ విత్తన కాయల సేకరణలోని ప్రభుత్వం కాలం వెలదీస్తోందన్నారు. అతను దాటిన తర్వాత ఇతన కాయల ఇచ్చిన ఉపయోగం ఉండద న్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులకు అవసరమైన స్థాయిలో సబ్సిడీ వేరుశనగ పంపిణీ చేయాల న్నారు. ప్రస్తుతం సకాలంలో జారినంత మేర వర్షాలు కురుస్తా యని వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు ఎంతో ఆశతో సాగుకు సిద్ధమవుతున్నారు. ఈ తరుణంలో రైతులకు అవసరమైన స్థాయిలో 70 శాతం సబ్సిడీ తో విత్తన కాయలు పంపిణీ చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

## ఆర్డిటి సంస్థ ఎఫ్ సి ఆర్ఏ. రెన్యువల్ చేయాలి

-మహిళలు తహసీల్దార్‌కు వినతి



నల్లమాడ, మేజర్ న్యూస్ : పేద ప్రజలను ఆదు కుం టున్న ఆర్ డి టి సంస్థకు సంబంధించిన ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని మంగళవారం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి తహసీల్దార్ రంగ నాయకులకు వినతి పత్రం అందజేశారు. ఈ విషయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసి ఆర్డిటి ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి వెంటనే రెన్యువల్ చేయడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుటాలపల్లి తండాలో మహేష్ నాయక్ ఆధ్వర్యంలో మహిళలు గ్రామ దేవత మారెమ్మ కు పూజలు నిర్వహించి ఎఫ్ ఆర్ సి ఏ మంజూరు కావడానికి తల్లి మారెమ్మ అనుగ్రహించాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కురుమాల, దొన్నికోట, పుల గంపల్లి, మస్సువం కపల్లి, గోపేపల్లి, నల్లమాడ, రెడ్డిపల్లి, పాత బత్తలపల్లి, వంకర కుంట, సానే వారి పల్లి, గూడమేకలపల్లి ,బాసం వారి పల్లి, కొత్తపల్లి గ్రామాల మహిళలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## 31 నుంచి క్రికెట్ టోర్నీ

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తలమర్ల వాండ్ల పంచాయతి ఉప్పా ర్లపల్లిలో ఈనెల 31 నుండి మెగా క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు షేక్ లతీఫ్ తెలిపారు. నల్లచెరువు, తనకల్లు మండలానికి సంబంధించి ఉత్సాహవంతులైన క్రీడాకారులు సంప్రదించి రూ.1000 ఎంట్రీ ఫీజు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని కోరారు. విజేతలకు 20.116 రూపాయలు, రన్నర్స్ కు 10.116 గా నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు సెల్ 9618330824, 9949058241, 9490069200,6281087719 సంప్రదించవచ్చన్నారు.

## కార్యకర్తలే మాకు కొండంత బలం..

-ఎమ్మెల్యే పరిటాల సునీత
నేడు రాప్తాడు రుద్రమదేవి జన్మదినం...



రామగిరి మేజర్ న్యూస్: నేడు రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాప్తాడు రుద్రమదేవి, మాజీ మంత్రివర్యులు కీర్తిశేషులు పరిటాల రవీంద్ర సతీమణి పరిటాల సునీత జన్మదినం సందర్భంగా పరిటాల అభిమానులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ జన్మదినాన్ని మహానాడులో నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ పరిటాల కుటుంబానికి కార్యకర్తలే కొండంత బలం అని ప్రజా శ్రేయస్సు కోసమే పరిటాల కుటుంబము అంకితం అని కార్యకర్తలకు ఎప్పుడు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ తెలిపారు.

## శ్రీ చిక్కనేశ్వర దేవాలయములో అన్నదానం

- దత్త ఆంజనేయులు ఫ్యామిలీ



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలోని వెలసిన శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం నందు అమావాస్య సందర్భంగా మంగళవారం వేలాది మంది ప్రజలు దత్త ఆంజనేయులు లలితమ్మ వీరి ఫ్యామిలీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఉదయాన్నే రుద్రాభిషేకం ఆకు పూజ పంచామృత అభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు వీరేష్ స్వామి తెలిపారు. కార్యక్రమంలో భక్తాదులకు ప్రజలకు దత్త ఆంజనేయులు, లలితమ్మ వీరి కుమారులు పవన్, సంజయ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# రైతులకు సబ్సిడీ వేరుశనగ పంపిణీ చేయాలి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని రైతాంగానికి ప్రభుత్వం వెంటనే సబ్సిడీ తో విత్తన వేరుశనగ కాయలు పంపిణీ చేయాలని మండల సిపిఐ నాయకులు తాసిల్దార్ అనంత చారి కి వినతి పత్రం అందజేశారు. తొలకరి వర్షం పడుతోందని రైతులు పొలాలను సిద్ధం చేసుకుంటున్నారని, వెంటనే విత్తన కాయలు పంపిణీ చేస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని తాసిల్దార్ తో పేర్కొన్నారు. ఈ పక్షంలో రైతులు నష్టపోవాల్సి వస్తుందని ప్రభుత్వం వెంటనే విత్తన కాయలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ను డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఐ నాయకులు చలపతి, సుధాకర్, రవికుమార్,రఫీ, రామచంద్ర ,ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన



కదిరి, మేజర్ న్యూస్ : కిశోర వికాసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని పాత హరిజనవాడ అంగన్వాడి కేంద్రం నందు సైబర్ నేరాలు, ఆన్లైన్ చాటింగ్ ఇతర అంశాలపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సమావేశానికి ఐసిడిఎస్ కదిరి సిడిపిఓ రాధిక హాజరయ్యారు. సందర్భంగా బాలికలను ఉద్దేశించి సిడిపిఓ రాధిక మాట్లాడుతూ ఆన్లైన్ నందు తమ వ్యక్తిగత సమాచారాన్ని నమోదు చేయవద్దని సూచించారు. అలాగే అపరిచిత వ్యక్తులకు షేర్ చేయడం మానుకోవాలన్నారు. ఆన్లైన్ చాటింగ్.. వ్యక్తిగత విషయాలు గోప్యంగా ఉంచుకోవాలని తెలియజేశారు. చెడు భాషను ఉపయోగించుకోవడం మానుకోవాలని, ద్వారా మీ ప్రతిష్టకు భంగం వాటిల్లే ఆస్కారం ఉందన్నారు. సైబర్ నేరాలపై 1930 కాల్ చేసి ఫిర్ ఆఫ్ చేయవచ్చన్నారు. ఆన్లైన్లో చాటింగ్ లో ఉన్నప్పుడు వారు తమ వ్యక్తిగత సమాచారాన్ని తస్కరించే ఆస్కారం ఉందని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు మమత, లక్ష్మి, ఎమ్మెస్ కే సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## మహానాడులో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే



రొళ్ల మేజర్ న్యూస్:కడపలో వైభవంగా నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి నారా లోకేష్ కు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు ఈ సందర్భంగా..సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మంత్రి లోకేష్ కు మర్యాద పూర్వకంగా నమస్కరిస్తూ ఘన స్వాగతం పలికారు.అనంతరం మంత్రి లోకేష్ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును ఆప్యాయంగా పలకరిస్తూ మహానాడు కమిటీలో సభ్యుడిగా ఉన్న ఆయనను మహానాడు ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొట్లపల్లి గ్రామంలో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమా న్ని డిటిసి సూపర్వైజర్ అభిద్ భాష ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. క్షయ వ్యాధి పట్ల ఎవరూ నిర్లక్ష్యము చేయరాదని, ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండవలెనీ ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు తో పాటు గళ్ళ పడడము, ఛాతిలో నొప్పి ఉండడము, ఉదయము సాయంత్రము జ్వరము రావడము, బరువు తగ్గడము, ఆకలి మందగించడము మొదలగు లక్షణములు ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించాలని, క్షయ వ్యాధి ఉన్న వారికి ఉచిత వైద్య సదుపాయము, పౌష్టికారము అందించుట కొరకు రూ 6000 అందజేస్తారని, క్షయ వ్యాధి వారితో పాటు సన్నిహితంగా ఉన్న వారికి సి వై టి బి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. వ్యక్తి గత శుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరారు. ఈ కార్యక్రమములో ఎమ్మె హెచ్ పి లు భాస్కరా ,సుస్మిత, ఆరోగ్య కార్యకర్తలు రాదా,ఆశా కార్యకర్తలు రత్నమ్మ, సునంద మహేశ్వరి 104, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి వేడుకలకు తరలిరండి

### – మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి



తనకల్లు, మేజర్ న్యూస్ :కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు నేడు మండల కేంద్రంలోని అంబే ద్కర్ కూడలిలో నిర్వ హించే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, నందమూరి తారక రామారావు జయంతి వేడుకలలో మండల ములోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ ఇంచార్జ్ లు, బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సెల్, మహి ళలు, సానుభూతి పరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి 54 వ జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వైయస్సార్ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి 54 వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. 2029లో మళ్లీ ఎమ్మెల్యేగా శ్రీధర్ రెడ్డి గెలుపొందు తారని నాయకులు ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీపతి రెడ్డి, జడ్పిటిసి దామోదర్ రెడ్డి, ఎంపీపీ పర్వీన్ శామీర్ భాషా,టౌన్ కన్వీనర్ కోళ్ళ క్రిష్ణా రెడ్డి, వైస్ ఎంపీపీ బయప రెడ్డి, సర్పంచులు గోవింద్, జగన్ మోహన్ చౌదరి, తొట్లీ రంగా రెడ్డి, వీరభద్ర, వెంకటరమణ,మస్జిద్,ట్రేడ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, మైనార్టీ కన్వీనర్ బాబ్జాన్, మండల ప్రచార విభాగం అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, ఎస్టి సెల్ అధ్యక్షుడు రమేష్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు వీరాంజనేయులు, మాజీ సర్పంచులు వెంకట రంగా రెడ్డి,భాస్కర్ రెడ్డి, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ రామచంద్ర రెడ్డి, కుర్లీ రంగా రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జయచంద్ర రెడ్డి,మాజీ డీలర్లు అశ్వర్థ రెడ్డి,శ్రీనివాసులు, ఎద్దుల సతీష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోవింద్ రెడ్డి, ఆదినారాయణ, చింతా వెంకటేష్, మధు, కిష్టప్ప, ఎస్సీ సెల్ అంజినప్ప. ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు రామాంజనేయులు, నారాయణప్ప, ఆదినారాయణ, తాజుద్దీన్, కుమార్ నాయుడు, మోహన్ నాయక్, హాసన్ బాషా, మధుసూదన్ రెడ్డి, టైలర్ రమణ, రంగ రాము ,రామచంద్ర, శేఖర్,. పార్థసారథి రెడ్డి, తొట్లి రాజా రెడ్డి,రాజేష్,వెంకటేష్ పాల్గొన్నారు.

# నేడు పుట్టపర్తిలో యోగా పర్యాటక దినోత్సవం..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో నేడు యోగ పర్యాటక దినోత్సవం నిర్వహిస్తున్నట్లు పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రజలను చైతన్యవంతం చేసే దిశగా అవగాహన ర్యాలీని ప్రారంభించారు. మునిసిపల్,మెప్మా, డిఆర్డిఏ శాఖల ఆధ్వర్యంలో ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు జరిగింది. ర్యాలీలో పాల్గొన్నవారు యోగ ప్రాధాన్యత ప్రజలకు తెలిసే విధంగా పలు నినాదాలు చేస్తూ ర్యాలీని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ సువర్ణ మాట్లాడుతూ యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా పుట్టపర్తి లో బుధవారం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు విద్యాగిరి రహదారిపై పర్యాటక యోగా దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమాజంలోని ప్రతిఒక్కరూ యోగాపై అవగాహన కలిగి చైతన్యవంతులు కావాలని కోరారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, యోగాంధ్ర క్యూఆర్ కోడ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేసుకొవచ్చునని సూచించారు. బుధవారం పుట్టపర్తి లోనే విద్యాగిరి రహదారిపై జరగనున్న పర్యాటక యోగా దినోత్సవ కార్యక్రమానికి అందరు ఆహ్వానితులేనని,పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని విజయంతం చేయాలని ఆర్డిఓ సువర్ణ కోరారు.

## ముగిసిన ఆన్లైన్ బదిలీల ప్రక్రియ



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి డివిజన్ లోని 2025 బదిలీల సందర్భంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉచితంగా అప్లికేషన్ ఆన్లైన్ ప్రక్రియ కార్యక్రమాన్ని ఈ నెల 23 నుంచి 27వ తేదీ వరకు ఐదు రోజుల పాటు నిర్వహించినట్లు యుటిఎఫ్ జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు వైవి సుబ్బారెడ్డి లు తెలిపారు. పట్టణంలోని ఎన్జీవో హోం నందు ఆన్లైన్ సేవలు కొనసాగించడం జరిగిందని దాదాపు 382 మంది ఉపాధ్యాయుల బదిలీ ల ఆన్లైన్ ప్రక్రియ చేయడం జరిగిందని వారికి మూడు చెట్ల జిరాక్స్ కాపీలు అందించినట్లు వారి పేర్కొన్నారు. కదిరి పరిసర మండలాల ఉపాధ్యాయులు అవకాశాన్ని ఉపయోగించుకోవడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, ఆజాం బాషా, సునీల్ కుమార్, సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఆన్లైన్ ప్రక్రియ నిర్వహించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాసులు, కాజా మొహిద్దీన్, రమణా నాయక్, భార్గవ, బ్రహ్మేంద్ర, రవి వర్ధన్ రెడ్డి, ఇర్ఫాన్ భాష, ఆనంద్, లక్ష్మీప్రసాద్, మనోహర, ఖాజా పీర్,నజీర్ బాలాజీ నాయక్, టీఈఎస్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ



తలుపుల, మేజర్ న్యూస్: తలుపుల మండలం లోని కొరుగుట్టపల్లి పల్లి గ్రామం నందు మంగళవారం కదిరి జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్ పార్టీ క్రియాశీలక సభ్యులకు, వీర మహిళలకు సభ్యత్వ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి నాయకులు వీర మహిళలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయవర్ధన్, నల్లచెరువు కన్వీనర్ రవికుమార్, నాయకులు దివాకర్ రెడ్డి , బోసుల పురుషోత్తం, ఈశ్వర్, ప్రతాప్, గోవిందు, నాగేంద్ర పూల, రామాంజులు, వెంకటరమణ, సోమశేఖ ర్, రామాంజలు, సాయినాథ్, గుత్తి గోవర్ధన్ పాల్గొన్నారు.

## సభ్యత్వ కార్డులు పంపిణీ



తనకల్లు, మేజర్ న్యూస్ : కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాలు మేర కు మండల పరిధిలోని బాల సముద్రంలో మం గళ వారం తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆసుపత్రి అభి వృద్ధి కమిటీ డైరెక్టర్ సోంపల్లి నాగభూషణం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉండాలని ఉద్దేశంతో సభ్యత్వం నమోదు కార్డులతో ఇన్సూరెన్స్ తో పాటు వారి కుటుంబానికి భరోసా ఉంటుందన్నారు. కడప లో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ సోంపాలెం నాగ భూషణం, మీ రాశి వేమ నారాయణ, మంజుల, పిడుగు వెంకటరెడ్డి, మట్ట నాగరాజు, పులికంటి నరసింహులు, జమ్ము శివ, పెద్ద గోవిందు, నాగరాజు, పీజీ కిష్టప్ప, మహిళా నాయకురాలు జుబేద, ఫెరోజా, సూర్యనా రాయణ, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆమిదాలగొంది గ్రామంలో దాహం కేకలు

మడకశిర మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆమి దాలగొంది గ్రామంలో మంగళవారం తాగునీటి సమస్య పై గ్రామ ప్రజలు ఖాళీ బిందెలతో ప్రధాన రహదారిపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. గత సంవత్సర కాలం నుండి గ్రామంలో తాగునీటి పైపులు పగిలి నీరు వృధా అవుతుందని అప్పటినుండి ఇప్పటివరకు ఏ ఒక్కరు పైపులను మరమ్మత్తులు చేయకపోవడంతో ప్రజలు నీటికై తీవ్రవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పైపులను మరమ్మత్తులు చేసి ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను వారు కోరారు.



# ఘనంగా మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**– భారీగా తరలి వచ్చిన వైకాపా శ్రేణులు**

నల్లమాడ, మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం నల్లమాడ లోని ఆ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించి.. ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నూతన మండల కన్వీనర్ రాగాని పల్లి గ్రామానికి చెందిన చిట్టి బాల ఆదినారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ పోర కల రమణ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు గ్రామ కమిటీ అధ్యక్షులు, ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు, మహిళా విభాగం నాయకురాలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు. అన్ని గ్రామాల నుంచి వైఎస్ ఆర్సిపి శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అధికారంలో లేకపోయినా పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు హాజరు కావడం పార్టీ పైన ఉన్న అభిమానం మండలంలో చెక్కు చెదరలేదు అనడంలో



సందేహం లేదు. ఐక్యతగా అందరూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం పార్టీ విజయానికి కృషి చేయడం భవిష్యత్తులో పార్టీ గెలుపే ధ్యే యంగా పని చేస్తారన్న నాయకుల్లో ఆనందం వ్యక్తం అయింది. ఇదే పట్టుదల తో ఇలాగనే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కలిసికట్టుగా కృషి చేస్తే అత్యధిక స్థానాలను వైకాపా పార్టీ గెలిచే అవకాశాలు ఉంటాయనటంలో సందేహం లేదంటే నాయకులు చర్చించు కోవడం కోసమేరపు. ముఖ్యం గా పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధి జరిగిందంటే అది వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్నప్పు డే జరిగిందనే కార్యకర్తల్లో ఉత్సాహంగా చెప్పుకుంటు న్నారు. సత్యసాయి జిల్లా సాధించడంలో మాజీ ఎమ్మెల్యే పట్టుదల కృషి ఉందని నాయకులు కొనియాడుతు న్నారు. మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు అనంతరం ఇటీవల నూతనంగా పదవులు వచ్చిన నాయకులకు పూలమాలలు వేసి దృశ్యాలువులతో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో టిడి కేశవరెడ్డి, ఎంపీపీ సునీత భాయి, సర్పంచులు, ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీ, మాజీ కన్వీనర్ సూర్య నారాయణ, కుల్లాయి నాయక్, ఆర్ పి రెడ్డి, నరసింహారెడ్డి, లక్ష్మీపతి రెడ్డి, దొన్నికోట నాగరాజు నాయుడు, బి గోవింద్ రెడ్డి, కురుమాల రాజారెడ్డి ,మాజీ సర్పంచ్ ఆదినారాయణ, గోపాల్ నాయుడు, రాజు నాయక్, గంగిశెట్టి, ఆసాది ఆదినారాయణ, గంగి నాయుడు, రెడ్డిపల్లి ఉపసర్పంచ్ గంగిరెడ్డి, రెడ్డప్ప, కురుమాల వెంకట్ రెడ్డి, శంకర్ రెడ్డి , చిన్నాదేవి, మోదీనమ్మ, జయమ్మ, రాజేంద్ర నాయక్ ,కృష్ణా నాయక్, ఆదినారాయణ రెడ్డి, ప్రతాప్ నాయక్, రమణా నాయక్, బొట్టు లక్ష్మీనారాయణ, మాజీ డీలర్ రవీంద్ర, రఫీ, సలీం ,దొన్నికోట రామకృష్ణ , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## కథ స్క్రీన్ ప్లే దర్శకత్వం అంతా ఆయనే..

# గుట్టు చప్పుడు కాకుండా నిధుల మేత..!!

- తూతూ మంత్రంగా ఫిర్యాదు – తన వ్యక్తిగత ఖాతాలోకి నిధులు మళ్లించుకున్న ఘనురాలు..
- ఏమీ తెలియనట్లు నంగనాచి వ్యవహారం – కొలిక్కిరాని హాస్టల్ నిధుల గోల్మాల్..
- ప్రిన్సిపల్ కనుసన్నలలో ఆమె వ్యవహారం – సాధారణ ఉద్యోగిని ఖాతాలలో రూ.లక్షల లావాదేవీలు
- విషయం బయటికి వచ్చిన, విచారణ అనంతరం చేతులు మారిన డబ్బులు..
- గుట్టు చప్పుడు కాకుండా రాత్రికి రాత్రి వ్యవహారాన్ని కొనసాగించిన ప్రిన్సిపల్..

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
శింగనమల ఇన్‌చార్జి, శింగనమల,
నార్పల, యల్లనూరు, పుట్లూరు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలలోని హాస్టల్ వ్యవహారం రోజుకు ఒక కొత్త మలుపు తిరుగుతోంది. ఇందులో కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం పాత్రలు పాత్రధారులు వారిద్దరే....... ఆయన ఆడించినట్లు ఈమె ఆడిందని ఇట్టే అర్థమవుతుంది. కేవలం ఉన్నతాధికారులు, పోలీసులు, బయట ప్రపంచానికి తెలియకుండా ఎంతో చాకచక్యంగా ఈ వ్యవహారానికి శుభం కార్డును వేశారు. ఈ వ్యవహారం ఈనెల ప్రారంభంలో తీవ్ర దుమారం రేపిన నేపథ్యంలో కనీసం ఫిర్యాదు చేయకుండా ఆమె అకౌంట్ లను సీజ్ చేయకుండా ఎంతో చాకచక్యంగా వ్యవహరించారు. అంతెందుకు ఈనెల 21వ తేదీన ఆమె ఏకంగా తన వ్యక్తిగత ఖాతా నుంచి రూ. 19,10,000 అక్షరాల పంతొమ్మిది లక్షల, పదివేల రూపాయలను ఏకంగా ఇతర ఖాతాకు గుట్టు చప్పుడు కాకుండా మార్చేసింది. అంతేకాదు ఈ వ్యవహారంలో ఎవరికి అనుమానం రాకుండా మొత్తం లావాదేవీలను పూర్తి చేసిన తర్వాత ఎంతో దూరపు దృష్టితో ఎలాంటి వ్యవహారం బయటకు రాకుండా 22వ తేదీ ఫిర్యాదు చేశారు. అసలు ఇంత ఆలస్యంగా ఎందుకు ఇచ్చారు అనేది ప్రస్తుతం లేవనెత్తుతున్న ప్రశ్న. ఆరోపణలు వచ్చిన తరువాత ఆమె వ్యక్తిగత ఖాతాలను పూర్తిగా సీజ్ చేయకుండా ఎందుకు నిలుపుదల చేశారంటూ ప్రశ్న. ఇందులో వివిధ నూతన క్యారెక్టర్ లను సృష్టించి వారిని బెదిరించినట్లుగా కూడా పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**పేరును మార్చి అందరినీ ఏమార్చి...**

బయటి ప్రపంచానికి ఆమె ఆధునికతను సంతరించుకున్న ఓ నూతన పేరుతో మాత్రమే అందరికీ తెలుసు. ఆమె కేవలం వానిగా అందరినీ పరిచయం చేసుకొని మొత్తం వ్యవహారాన్ని చక్కబెట్టింది. కానీ ఇక్కడే అసలైన తీరకాసు ఏర్పడింది. ఆమె తన బ్యాంకు ఖాతాలో అన్ని వాటిలో కూడా ఎస్ ఓబులేశ్వరి అనే పేరుతో తతంగాన్ని




కొనసాగించింది. ఇదంతా ఎంతో ప్రీ ప్లాన్డ్ గా తన వ్యూహాలను ముందుగానే రచించుకొని వాటి ఆధారంగా ఆమె మొత్తం కార్యక్రమాన్ని పూసగుచ్చినట్లుగా వ్యవహరించుకుంటూ బాహ్య ప్రపంచానికి మభ్యపెడుతూ ఈ వ్యవహారాన్ని కొనసాగించింది. వైద్య వృత్తిలో ఉంటూ వైద్యులను తయారు చేస్తున్న అనేకమంది అధ్యాపకులు ఆమె వేరు ఈమె వేరు అంటూ ఏకంగా పప్పులో కాలు వేశారు. ఇందులో పాత్రధారులు సూత్రధారుల కనుసన్నలలో మొత్తం వ్యవహారాన్ని చక్కబెట్టినట్లుగా పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా ప్రిన్సిపల్ కనుసన్నలలో ఆమె ఈ వ్యవహారాన్ని చక్కబెట్టింది. ఎందుకు ప్రధాన కారణంగా కేవలం అత్యంత సాధారణ ఉద్యోగిగా జీవితం కొనసాగిస్తున్న ఆమె గత రెండేళ్లుగా ఏకంగా 40 లక్షల లావాదేవీలను కొనసాగించింది. వీటిలో ఏ ఒక్కటి తప్పు దొర్లితే ఆమె వ్యక్తిగత ఖాతాల నుంచి భారీ మొత్తంలో ఈనెల 20వ తేదీన విచారణకు ఉన్నతాధికారులు వచ్చిన నేపథ్యంలో 21వ తేదీన 19 లక్షల పదివేల రూపాయలను ఆమె ఇతర ఖాతాకు బదిలీ చేసిన వైనం బయటపడింది. అందుకేనేమో ప్రిన్సిపల్ 21వ తేదీన ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎలాంటి ఫిర్యాదు చేయకుండా డబ్బులు పూర్తిగా చేతులు మారాయని తమ ఖాతా నుంచి మరో ఖాతాకు యదేచ్చగా బదిలీ అయ్యాయని పూర్తి కన్ఫర్మేషన్ తీసుకున్న తర్వాత ఎంతో నిదానంగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి తీరికగా మంగళవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు ధూతూ మంత్రంగా ఫిర్యాదు చేసేందుకు నాటకం ఆడారు. అందులో కూడా పూర్తి తప్పిదాలు ఉండడంతో తరువాత రోజు రమ్మని సంబంధిత పోలీసు అధికారి సూచనపై మొత్తం వ్యవహారాన్ని తన కథా స్క్రీన్ ప్లే దర్శకత్వం ఆధారంగా చెక్కబట్టినట్లుగా తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఈ వ్యవహారంలో రోజుకు ఒక కొత్త మలుపు తిరుగుతున్న కనీసం ఇప్పటివరకు ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో ప్రధానంగా జిల్లా ఉన్నతాధికారి సైతం దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఎవరి వాటా వారికి అందిందంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందులో పాత్రధారుల సూత్రధారుల కనుసన్నలలోనే మొత్తం వ్యవహారం కొనసాగిందంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. తాము చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ ప్రముఖుల వద్దకు చేరి గురివింద గింజ నాటకాలను చేస్తూ మొత్తం వ్యవహారాన్ని తప్పుదోవ పట్టించే దిశగా చర్యలను చేపట్టారు. ఫిర్యాదు చేసే సమయానికే దాదాపుగా 20 రోజులు గడిచిన నేపథ్యంలో తొలిరోజు ఆమెపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆమెకు సంబంధించిన అన్ని వ్యవహారాలను పూర్తిగా నిలుపుదల చేయకుండా ఎందుకు వదిలేసారు అనేది ప్రస్తుతం పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా వస్తున్న ప్రశ్న. ఇందులో భాగంగా ఆమె గత ఏడాది ఏకంగా 18 లక్షల పైబడి డబ్బులను ఇతర ఖాతాకు మార్చుకొని వాటి ద్వారా తమ లావాదేవీలను కొనసాగింది అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాటికి సంబంధించిన అన్ని ఆధారాలను ఆమె వ్యక్తిగత ఖాతాను పరిశీలించడం ద్వారా అన్ని వ్యవహారాలు బయటకి వస్తాయని పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది.

ఈ అంశానికి సంబంధించి ఇటీవల జరిగిన విచారణలో ఉన్నతాధికారులు విచారించిన కేవలం తూతో మంత్రంగానే విచారించడం వల్ల ఇప్పటివరకు ఆయన పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వ్యవహారం మొత్తాన్ని చక్కబెట్టినట్టుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో పాత్రధారులు సూత్రధారులు ఆమె ఆయనే అంటూ విమర్శిస్తున్నారు. ప్రధానంగా వారి కనుసన్నలలోనే ఈ మొత్తం వ్యవహారాన్ని చక్కబెట్టినట్లుగా విమర్శిస్తున్నారు. ప్రధానంగా లక్షల వ్యవహారం చేతులు మారిందని ఇందులో వారిద్దరి ప్రమేయంతోనే ఈ వ్యవహారం అత్యంత సాఫీగా కొనసాగిందంటూ విమర్శిస్తున్నారు. ప్రధానంగా బయటి వ్యక్తుల చేతులలో హాస్టల్ వ్యవహారాన్ని ముట్టజెప్పి ఆమె తమ వ్యక్తిగత ఖాతాలలో లక్షలకు లక్షలు దోచిపెట్టి వాటి ద్వారా తన ఎంతో విలాసవంతమైన జీవితాన్ని గడిపేందుకు ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిందని ఇందులో సంబంధిత ఉన్నతాధికారి వ్యవహారం ఉండడంతోనే ఆమెకు పూర్తి సహాయ సహకారాలు అందాయంటూ విమర్శిస్తున్నారు. ఈ వ్యవహారంపై మరిన్ని కథనాలు ప్రచురితమవుతాయి.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

# బాలుడి మరణానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి

**రైల్వే స్టేషన్లో విక్రయిస్తున్న తినుబండారాలపై డిఆర్ఎం దృష్టి సాధించాలి**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్**



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : బాలుడు మణికంఠ మృతికి కారుకులైన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గుంతకల్ డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా కి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైల్వే అభివృద్ధికి కోట్ల రూపాయలు నిధులు వేచించి రైల్వే స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి చేశారని అయితే ఆరు, ఏడు ప్లాట్ ఫారం ఎంతో పురాతనమైన కట్టడాలను తెలిసినప్పటికీ ప్లాట్ఫారం నూతనంగా నిర్మించకుండా వాటికే షీట్లు కొట్టి రూపురేఖలు మార్చినంత మాత్రాన ప్రయాణికులకు భద్రత ఉంటుందా అని రైల్వే డిఆర్ఎం ని ప్రశ్నించారు. అందులో భాగంగానే కర్నూలుకు చెందిన బ్యాంక్ ఎంప్లాయ్ వెంకటేశ్వర్లు గుంతకల్లు మీదుగా రామేశ్వరం వెళ్లడానికి 6, 7 ప్లాట్ఫారంలో బాలుడు మణికంఠ నిద్రిస్తుండగా ఒక్కసారిగా పైకప్పు పెచ్చులు ఊడి పడి తలపై పడి బాలుడు మృతి చెందిన సంఘటన బాధాకరమని దీనికి కారకులైన అధికారులపై కాంట్రాక్టులపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా బాలుడి కుటుంబానికి 50 లక్షల రూపాయలు పరిహారం అందించి వారి ఇంట్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు, సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సిపిఐ నియోజవర్గం సహాయ కార్యదర్శి బి.మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్, సిపిఐ రూరల్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటియుసి మండల అధ్యక్షులు ఈశ్వరయ్య, సిపిఐ నాయకులు దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అనర్హులను తొలగించాల్సిందే!!

**-బినామీ పేర్లతో పట్టాలు పొందిన ఆ ముగ్గురిపై కేసు నమోదు చేయాలి**
**-ఆర్డీవోలు కలిసిన సిపిఐ జిల్లా కార్యదర్శి, వేమయ్య యాదవ్, నియోజకవర్గ కార్యదర్శి మధు**
**-650-2 సర్వేనెంబర్లో జరిగింది అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించండి**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవపురంలోని 650-2 సర్వేనెంబరులో జరిగిన బారీ అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని సీపీఐ జిల్లాకార్యదర్శి వేమయ్యయాదవ్, 'నియోజకవర్గ కార్యదర్శి ముసుగుమధులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు ప్లంబర్స్ అసోషియేషన్, కార్మికసంఘం నాయకులు ఆర్డీఓ మహేశ్, తహసీల్దార్ నటరాజ్లకు వినతిపత్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..650-2 సర్వేనెంబరులో రూ.60కోట్లు విలువైన ప్రభుత్వ భూమిని పేదల పేర్లు చెప్పుకుని ప్లంబర్స్ యూనియన్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుమ్మక్కై ప్రభుత్వ భూమిని అర్హులైన ప్లంబర్స్కు అందకుండా తమ బినామీ పేర్లతో ఆ భూమిని అంతానొక్కేశారన్నారు. వీటిని తక్షణమే తొలగించి అర్హులైన వారిని గుర్తించి పట్టాలు ఇవ్వడం ద్వారా అర్హులకు న్యాయం చేసిన వారు అవుతారని వారు ఆర్డీఓ ను కోరారు.

**వారంలోగా సమస్యను పరిష్కరిస్తాం... ఆర్డిఓ మహేష్**

650/2 లో జరుగుతున్న అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అందులో అర్హులు ఎంతమంది ఉన్నారు, అనర్హులకు ఎంతమందికి ఇచ్చారన్న వాటిపై కూలం కశంగా విచారిస్తున్నాం. అనహర్హులను తొలగించి మీలో ఎవరెవరు అర్హులు ఉన్నారు గుర్తించి పట్టాలు అందజేసే బాధ్యత నాది. ఇంకా మిగిలిన వారు అర్హులై ఉంటే ఇతర ప్రాంతాలలో కూడా పట్టాలిచ్చి ఆదుకుంటాం ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలంశెట్టి రవికుమార్, సహాయ కార్యదర్శి ఎర్రం శెట్టి రమణ, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆంజనేయులు, నాయకులు తాజుద్దీన్, రామకృష్ణ, రామసుబ్బయ్య, సురేంద్ర, నాగేంద్ర, చిన్న, జనార్ధన్, మహిళా నాయకురాలు లలితమ్మ, లింగమ్మ పాల్గొన్నారు.

# వృత్తిదారుల పట్ల ప్రభుత్వం అలసత్వం

**-జీవనోపాధి లేక వృత్తిదారుల్లో ఆందోళన**
**-ప్రతి వృత్తిదారునికి ప్రభుత్వం చేయూత కల్పించాలి**
**-వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి**



**ధర్మవరం మేజర్ న్యూస్:** వృత్తిదారుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఆ వృత్తిదారులు జీవనోపాధిని కోల్పోయి తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యే పరిస్థితి నెలకొంటుందని వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక ఎన్జీవో నందు పూర్తి దారుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జింక చలపతి తో పాటు రాష్ట్ర ఆర్గనైజింగ్ అధ్యక్షులు లింగమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, చేనేత కార్మిక సంఘం నాయకులు వెంకటనారాయణ, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జింక చలపతి లింగమయ్యలు మాట్లాడుతూ వృత్తిదారులు సరైన జీవనోపాధి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు.ప్రధానంగా వడ్రంగి, కుమ్మరి, కమ్మరి,చర్మకారులు,మేదర,రజకులు,నాయి బ్రాహ్మణ,మత్స్యకారులు,కళాకారులు, తదితర వృత్తిదారులు ప్రత్యేక సవాళ్లను ఎదుర్కొనే పరిస్థితి నేడు ఏర్పడడం బాధాకరమన్నారు. వృత్తిదారుల ప్రధాన సమస్యలను ఆర్థిక అభద్రత మొదటిగా నిలుస్తోందన్నారు. చాలామంది కళాకారులు తమ కలను పూర్తిస్థాయి వృత్తిగా కొనసాగించడం కష్టతరంగా మారిందన్నారు. తమ వృత్తి ద్వారా తయారు చేసిన వస్తువులు, పరికరాలు, మార్కెట్లో అమ్మకాలు జరిపిన సరైన గిట్టుబాటు లేక అభివృద్ధిని వదిలేసే పరిస్థితి ఆ వృత్తిదారుల్లో నెలకొంది అన్నారు. సాంప్రదాయకంగా లభించే రాళ్ల పని మట్టి పని కంకర తవ్వకం క్వారీ పనులు నిర్మాణ పనులు చేసే వర్గం నేడు తీవ్ర సవాలను ఎదుర్కొంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కూడా వృత్తి దారులను సమస్యలను గమనించి వారి పనిముట్లు ఉచితంగా అందజేయడంతో పాటు వారికి సరైన గిట్టుబాటు ధర లభించే విధంగా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. నాయి బ్రాహ్మణులు ఎప్పటికప్పుడు ఆధునిక సౌకర్యాలు కల్పిస్తే తప్ప తమ వృత్తి పట్ల జీవనోపాధి పొందడానికి వీలులేని పరిస్థితి కూడా ఏర్పడిందన్నారు. చేనేత కార్మికుల సైతం మరమగ్గాలు (పవర్లూమ్స్)వల్లజీవనోపాధినికొల్పోతున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వృత్తిదారులను ప్రోత్సహించడంతోపాటు విధిగా రుణాలు ఉచితంగా పనిముట్లు అందజేసి ఆదుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు.

## జూన్ 1న ఉచిత కంటి వైద్యశిబిరం



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని యువర్స్ ఫౌండేషన్, బెంగుళూరుకు చెందిన నేత్ర జ్యోతికంటి ఆసుపత్రి సంయుక్తంగా జూన్ 1న ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్టు యువర్స్ ఫౌండేషన్ అధ్యక్ష,కార్యదర్శులు శీలానాగేంద్ర, జయరాంలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం స్థానిక స్వాతిక్లినిక్ లో ఉచితకంటి వైద్యశిబిరానికి సంబంధించిన కరపత్రాలను వారితో పాటు సభ్యులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కంటి చూపు మందగించి ఆర్థిక సమస్యలతో శస్త్ర చికిత్సలు చేయించుకోలేని వారికి ఈ ఉచిత కంటి వైద్యశిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు కావును ధర్మవరం పట్టణ ప్రజలతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు కూడా ఈ ఉచితకంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి వంకదారి మోహన్, క్యాంప్ చైర్మన్ షేక్ సికిందర్, సభ్యులు చాంద్ బాషా, డాక్టర్ సుబ్బారావు, వైకెశ్రీనివాసులు, ప్రసాద్, కోటేశ్వరరావు, కేతాలోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ స్వామి ఆలయంలో అమావాస్య పూజలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని మార్కొండేయ స్వామి ఆలయంలో మార్గశిర మాసం మంగళవారం సాయంత్రం మహాలక్ష్మీ అమ్మవారికి అమావాస్య పూజలు నిర్వహించారు. ముందుగా మార్కొండేయ స్వామికి కార్యసిద్ధి వినాయక స్వామికి శ్రీచక్ర సమేత మహాలక్ష్మీ అమ్మవారికి, శ్రీకాశీవిశ్వేశ్వరస్వామికి,శ్రీ అభయ ఆంజనేయస్వామి వారికి భద్రావతి ఋషుల వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.పద్మశాలియ బహుత్తమ సంఘం అధ్యక్షులు పుత్తారుద్రయ్య, ఉపాధ్యక్షులు జింకానాగభూషణం, కమిటీ సభ్యులు, కులబాంధవులు ఉన్నారు.

## ఇచ్చిన డబ్బు అడిగినందుకు... దౌర్జన్యం.

**ధర్మవరం మేజర్ న్యూస్:** ఇచ్చిన డబ్బులు అడిగినందుకు దౌర్జన్యం చేసి బెదిరించడంతో పాటు నానా దుర్భాషలాడారని బాదితులు చంద్రశేఖర్ పిర్యాదు చేసినట్టువన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం....పట్టణంలోని గీతానగర్కు చెందిన పి.సురేశ్నాయుడు, బి.నాగేంద్ర బాబు, చంద్రశేఖర్ వద్ద రూ.10లక్షలు వడ్డీకి అప్పుగా తీసుకున్నారు. వారిపేరు మీద ఉన్న ఇంటిని కూడా చంద్రశేఖర్ పేరు మీద కూడా చేర్చారు. అప్పుగా తీసుకున్న డబ్బులను వడ్డీతో సహా తిరిగి చెల్లించి తమ ఇంటిని తిరిగి రిజిస్ట్రార్ చేయించుకుంటామని నమ్మబలికారు. డబ్బులు తిరిగి చెల్లించకపోతే ఇంటిని, చంద్రశేఖర్ కు చెల్లుతుందని అగ్రిమెంట్ చేసుకున్నారు. అయితే అగ్రిమెంట్ గడువు ముగిసినా కూడా డబ్బులు ఇవ్వకుండా కాలయాపన చేశారు. ఏడాది క్రితం అగ్రిమెంట్ చేసుకున్న వారిలో సురేశ్నాయుడు అనారోగ్య కారణాలవల్ల మృతి చెందాడు. అయితే నాగేంద్రబాబు అతని తల్లి రామ కృష్ణమ్మలను ఇంటిని ఖాళీ చేయకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మమ్మలను మోసం చేసి నానా దుర్భాషలాడడమే కాకుండా నీ అంతు చూస్తానని బెదిరింపులకు దిగారని చంద్రశేఖర్ ఫిర్యాదులు చేర్చాడు. ఆయన ఫిర్యాదు మేరకు ఇరువురి పై కేసు నమోదు చేసినట్లు సిఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.

## పెట్రోల్ బంకుల్లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** పెట్రోల్ బంకుల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ ను కొనుగోలు చేస్తే లీటర్ కు తొమ్మిది పాయింట్లు, 10 లీటర్లు ఆయిల్ ను వాహనాలకు నింపుకుంటే ఒక లీటర్ ఆయిల్ తక్కువగా రావడం జరుగుతున్నది. అత్యంత ఆధునిక ఎలక్ట్రికల్ చిప్ ను డిజిటల్ బోర్డుకు ఉపయోగించి ట్యాంపరింగ్ చేయడం జరుగుతున్నది. ఇంత పెద్ద ఎత్తున పెట్రోల్ బంక్ యజమానులు విచ్చలవిడిగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న తూనీకుల కొలతలు, పౌరసరఫరాల అధికారులు ఎక్కడ చర్యలు తీసుకోకపోవడంతో దీనిని అదునుగా తీసుకొని పెట్రోల్ బంక్ యజమానులు ప్రజలను నిలువునా దోపిడీ చేయడం జరుగుతున్నది. అక్రమాల మీద విచారణ జరిపి, పెట్రోల్ బంక్ యజమానుల మీద చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నామన్నారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఆర్ డి ఓ ఆఫీస్ లో ఏవో భూషణంకి పై సమస్యల మీద మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, రామాంజనేయులు, ఐఎఫ్టియు కమిటీ సభ్యులు రామ్ దాస్, నారాయణ, షేక్షావలి, జానయ్య, గోపి, విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని నెహ్రూ వర్ధంతి



కదిరి, మేజర్ న్యూస్ : భారత మాజీ ప్రధాని నెహ్రూ గాంధీ 61 వ వర్ధంతి వేడుకలను మంగళవారం పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మాజీ ప్రధాని నెహ్రూ ఆశయాలను సాకారం చేస్తూ ఆయన కలల సమతా భారతాన్ని నిర్మించడమే మనందరి కర్తవ్యమని పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్య సమరంలో తన జీవితం లోని అమూల్యమైన తొమ్మిది సంవత్సరాలు జైలు గోడల మధ్య నెహ్రూ గడపారని తెలియజేశారు. భారతరత్న తొలి అవార్డు గ్రహీత, ప్రధానమంత్రి నీకు అని ఆయన తీసుకొచ్చిన సంస్కరణల కారణంగా భారత్ ప్రపంచంలో నేడు అగ్రగామిగా నిలుస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోహన్ గాంధీ, ఖుదా బకాష్, బాబా ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు జమ కావడంతో కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంత నగర్ పాలక సంస్థ లో పనిచేస్తున్న అదనపు కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు జమ కావడంతో కమిషనర్ బాలస్వామిని మంగళవారం ఆయన ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏం అజయ్ బాబు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం అజయ్ బాబు మాట్లాడుతూ.. అదనపు కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని గతంలో అనేక మంది కమిషనర్ల దృష్టి కి తీసుకెళ్లామని, కానీ ప్రస్తుత కమిషనర్ బాలస్వామి కార్మికుల పట్ల ఎంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పెండింగ్ వేతనాలు జమ చేయించడంపై అదనపు కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కమిషనర్ బాలస్వామి స్పందిస్తూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం. అజయ్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు కె ఆర్ సురేష్ బాబు,ట్రెజరర్ ఎం ఓబులేసు,రాయుడు,రామంజి ,శశికాంత్, సంపత్, దేవా తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ హామీల అమలుకు పోరాటం

### – సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సీ. మల్లికార్జున

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎన్నికల హామీలల్లో భాగంగా కూటం ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం పోరాడుతామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి మల్లికార్జున పేర్కొన్నారు. అనంతపురం రూరల్ మండలం సోములదొడ్డి సిపిఐ కాలనీ లో మంగళవారం నిర్వహించిన శాఖా మహా సభ కు మల్లికార్జున ముఖ్య అతిథిగా మాట్లాడారు.ఎన్నికల ముందు గ్రామీణ ప్రాంతాల్లో 3సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో పేదలకు ఇంటి స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిన సీఎం చంద్రబాబు.. అధికారంలోకి వచ్చి ఏడాది అయినా అమలు చేయలేదన్నారు. దీనిపై ప్రజలతో కలిసి ఉద్యమిస్తామన్నారు. అలాగే సోములదొడ్డి సిపిఐ కాలనీ లో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ అవసరం ఉందని, అందుకు ఆయా శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపడానికి కృషి చేస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి కాలనీ ప్రజలు కలిసి రావాలాన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు. వి జాన్సన్ బాబు, రాప్తాడు నియోజకవర్గం సహాయ కార్యదర్శి జి శ్రీకాంత్, రూరల్ మండల కార్యదర్శి ఎం రమేష్, సహాయ కార్యదర్శి జి నరేష్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గాప్రసాద్, పాల్గొన్నారు. కాలనీ నూతన కార్యదర్శిగా నరసింహులు, సహాయ కార్యదర్శి గా వేణు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో, ఇమామ్, అక్కులన్న, మహేష్, కుళ్లాయప్ప, విజయ్ కుమార్,రామాంజనేయులు, బాలకృష్ణ, పెద్దన్న, రంగా,ఓబులేసుతదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మార్వో కార్యాలయాల ఎదుట ధర్నాను జయప్రదం చేయండి

### – సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్

అనంతపురము రూరల్, మేజర్ న్యూస్: అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని, సూపర్ సిక్స్ హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, జూన్ 2న ఈ విషయాలపై రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పేర్కొన్నారు. మంగళవారం సిపిఐ ప్రధాన కార్యాలయంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టో లో గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, నగర ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి పట్టాలు ఇస్తూ ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షలు ఇస్తామని చెప్పారని వెంటనే హామీలను అమలు చేయాలన్నారు. టిడ్కో ఇంటికి సంబంధించి 80 శాతం పూర్తి అయిందని ప్రభుత్వం సంవత్సరం కాలం గడుస్తున్నప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. టిడ్కో ఇంటి కోసం రూ. 25 వేల నుంచి లక్ష రూపాయల వరకు డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. వారికి బ్యాంకు నుంచి ఈఎంఐ కట్టాలని ఒత్తిడి వస్తోందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలు సంవత్సరం గడుస్తున్న అమలు కాలేదన్నారు. పింఛన్ రూ. 4000 ఇస్తూ చాలామందికి కోత పెడుతున్నారన్నారు. సంవత్సరానికి మూడు సిలిండర్లు అన్నారు కానీ ఒక్క సిలిండర్ కు మాత్రమే సబ్సిడీ వస్తుందన్నారు. తల్లికి వందనం,




ప్రతి మహిళకు నెలకు 1,500 ప్రతి మహిళకు ఉచిత బస్సు సర్వీస్ ఇంతవరకు అమలు కాలేదన్నారు. రైతు సుఖీభవ పథకం కింద రూ. 20 వేలు ఇస్తామన్నారు కానీ ఏ ఒక్కటి అమలు కాలేదు అన్నారు. ఈ విషయాలపై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి జూన్ 2న రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అనంత జిల్లాలో పెద్ద ఎత్తున ధర్నా చేయడానికి కార్యాచరణ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామి, సిపిఐ నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేష్ గౌడ్, నగర సహాయ కార్యదర్శి అల్లీపీరా తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి నది పుష్కరాలలో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 1679 మంది ఆత్మ బంధువులకు పిండప్రదానం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రస్తుత పరిస్థితులలో మానవత్వం పూర్తిగా మాయమై పక్కవాన్ని కూడా పట్టించుకోని పరిస్థితులలో మానవ సంబంధాలు అన్ని మనీ సంబంధాలుగా మారుతున్న సమయం లో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో పవిత్ర సరస్వతి నది పుష్కరాలలో తెలంగాణ రాష్ట్రం జయశంకర్ భూపాలంపల్లి జిల్లా లోని మహదేవపురం మండలం కాళేశ్వరం అర్జున గుట్ట సరస్వతీ నది వద్ద దాదాపు 1679మందికి పిండ ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. వివరాల్లోకి వెళ్లితే వివిధ సందర్భాలలో మృతి చెందిన ఆత్మ బంధువులు ఏ ఒక్కరు ముందుకు రాకపోవడంతో అన్నీ తామై వారి వారి సంప్రదాయాలను అనుసరించి సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో పూర్ణదండలేదా కాల్చడం సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. అంతటితో ఆగ కుండ వారందరికీ ఉత్తమ గతులు కలగాలని అకాల మరణం చెందినా వారి ఆత్మలకు శాంతి కలగాలని పవిత్ర సరస్వతి నది పుష్కరాలలో గోదావరి ,ప్రాణహిత,సరస్వతినదుల సంగమం వద్ద 1679 మందికి వారి వారి పేరులతో 2 రోజుల పాటు అస్తి నిమజనం ,పిండ ప్రదానం,. అకాల మరణం పొందిన వీరందరికీ కైవల్యం ప్రసాదించాలని నారాయనబలి హెూమం, అత్యేష్టి హెూమం, తిల తర్పణలు, గోదానం, భూదానం, సువర్ణ దానం,



తదితర దానాల కార్యక్రమాలను సాంప్రదాయ పద్ధతిలో గుంటూరు కు చెందినా ప్రముఖ పురోహితుడు నాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహిచమని అనంతరం బ్రాహ్మనులకు వివిధ రకాల దానాలను అందించి అన్నప్రసాద వితరణ చేసామని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బెంగళూరుకు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ అనిల్ కుమార్ హైదరాబాద్ చెందిన హర్షిత్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## జవాన్ భూ సమస్యను ఖండించిన కిసాన్

### – ఏ రాజకీయ పార్టీ ప్రమేయం లేదన్న రైతు లక్ష్మీనారాయణ

### – జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించి సమన్యాయం చేయాలని కోరిన రైతు

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పాలసముద్రం రాగిమేకలపల్లికి చెందిన ఆర్మీ జవాన్ చౌడేష్ భూ సమస్యపై చెప్పిన మాటలు పూర్తిగా అవాస్తవమని తన సొంత పెదనాన్న కుమారుడు( అన్న ) లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం పుట్టపర్తిలోని కలెక్టరేట్ కి వచ్చిన ఆయన కలెక్టర్ చేతన్ ని కలిసి భూ సమస్య గురించి వినతిపత్రం అందించారు. దీనికి సంబంధించిన పత్రాలు సైతం కలెక్టర్ కి అందించారు. ఈ సందర్భంగా రైతు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... జవాన్ చౌడేష్ చెప్పినది అపద్ధమని తెలిపారు. రాగిమేకలపల్లి పొలంలోని సర్వేనెంబర్ -11లో 10 ఎకరాల భూమి తమ తాతల ఆస్తి అని తెలిపారు. ఈ సమస్యలో రాజకీయ పార్టీల ప్రమేయం లేదన్నారు. జవాన్ చౌడేష్ అక్రమంగా 5.06 ఎకరాల భూమిని రిజిస్టర్ చేయించుకోవడం జరిగిందన్నారు. న్యాయంగా భాగ పరిష్కారాలు చేసుకోకుండా తమకు తెలియకుండా ప్రధాన రహదారి వెంబడి ఉన్న భూమిని మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని తెలిపారు.




ఇలా చేయడం వల్ల రైతునైన తాను పూర్తిగా నష్టపోయానని ఆవేదన చెందారు. ఒక జవాన్ అయ్యుండి ఇలాంటి పని చేయడం దారుణం అన్నారు. రైతుని మోసం చేయడం ఎంతవరకు సమంజసం అని కన్నీరు పెట్టుకున్నారు. కలెక్టర్ స్పందించి న్యాయంగా తమకు భాగ పరిష్కారాలు చేస్తే తనకు కూడా ఎటువంటి అభ్యంతరం లేదని రైతు లక్ష్మీనారాయణ తెలిపారు.

## నేడు బాధ్యతల స్వీకరణ

కదిరి, మేజర్ న్యూస్ :కదిరి మున్సిపల్ ఛైర్ పర్సన్ గా దిల్షాదున్నీసా, వైస్ చైర్మన్లు సుధారాణి, రాజశేఖర్ చారి దీనికి కావడం జరిగింది. ఎమ్మెల్యే కందికుంట ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు వారు బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు హాజరు కావాలని మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ ప్రకటనలో తెలియజేశారు.



## దళిత యువకులపై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా తెనాలి పట్టణ నడిరోడ్డులో దళిత యువకులపై పోలీసులు లాఠీలతో విచక్షణ రహితంగా కొట్టడం... దారుణమని... తక్షణమే ఆ పోలీసులను సస్పెండ్ చేయాలని జిల్లా దళిత, గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత, గిరిజన సంఘాల నాయకులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళిత, యువకులు తప్పు చేసి ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి తప్ప.... పోలీసులే చట్టాన్ని చేతులకు తీసుకొని దాడి చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నెరిమెట్ల ఎల్లన్న, సాకే చిరంజీవి, ఆర్ ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర, ఉజ్వల్, అప్పా కమిటీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బంగి ఓబులపతి, ఎరుకుల యువ సైన్యం పోల వీరాంజనేయులు, ,ఎరుకుల హక్కుల పోరాట సంఘం మహిళా అధ్యక్షురాలు ముత్యాలమ్మ, రామచంద్ర కడదరకుంట, బళ్లారి ఎర్రి స్వామి మీనుగ రామాంజనేయులు , వెంకటాపురం ఉడుమల రాము, మురళి, ఓబులేసు, సత్తన్న, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడులో శింగనమల నేతలు



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :కడప జిల్లా లో జరిగిన మహానాడు వేదిక పైన ఆశీనులు అయినా శింగనమల నియోజకవర్గం టీడీపీ నేతలు ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి , ద్విసభ్య కమిటీ సభ్యుడు ఆలం నరస నాయుడు , టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు కాటప్పగారి రామలింగారెడ్డి మహానాడు ప్రాంగణంలో పలువురు ప్రజాప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## ఇష్టం లేని పెళ్లి చేస్తున్నారని యువతి ఆత్మహత్య



అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగళి ఎస్సీ కాలనీలో మాదిగ సన్న భూతన్న మూడవ కూతురు రక్షిత (22) తనకు ఇష్టం లేని యువకునితో పెళ్లి చేస్తున్నారని ఆదివారం రాత్రి తన ఇంటిలో పై కప్పుకు ఓణి తో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని ఎస్సై వీరేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు రోళ్ళ మండలం ఎం. రాయపురం గ్రామానికి చెందిన రాజన్న కుమారుడు పునీత్ తో కుల పెద్దలు వివాహం నిశ్చయించారు. ఈ చనువుతో పునీత్, రక్షితతో తరచుగా ఫోన్లో మాట్లాడుతుండేవాడు. ఇటీవల పునీత్ మద్యం తాగుతాడని,చెడు తిరుగుళ్లు తిరుగుతున్నాడని దురలవాట్లు ఉన్నాయని ఆమె తెలుసుకొని మనసులో బాధపడుతుండేది. ఈ విషయం ఇంట్లో వారికి చెప్పుకోలేక తల్లితండ్రులను ఎదురించలేక పెండ్లి చేసుకోవడం ఇష్టం లేక జీవితంపై విరక్తి చెంది క్షనికావేశంలో తన ఇంటిలో పై కప్పు కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరకు తండ్రి సన్న భూతన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీరేష్ తెలిపారు.

## ఉరి వేసుకొని విద్యార్థిని బలవన్మరణం



పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలం కోడిగేనహళ్లి పంచాయితీ ఎస్సీ కాలనీలో వట్టి గోపాల్ కూతురు వి. హేమావతీ (17) పదవ తరగతిలో 379 మార్కులు రావడంతో లోలోపల కుమిలిపోతూ అనుకున్న కాలేజీలో సీటు వస్తుందో రాదో అని బెంగతో మంగళవారం ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని చనిపోయింది. కుమార్తె మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. తల్లితండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపారు.

## ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి.. దొరికినచో అందజేయగలరు

హిందూపురం మేజర్ న్యూస్:- స్థానిక మున్సిపల్ పరిధిలోని బోయపేటకు చెందిన పి టి రమేష్, హనుమక్క ఇంటి కి సంబంధించి 2009 మార్చి నెలలో హిందూపురం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ నెంబర్ 1451/2009 కి సంబంధించిన లింక్ డాక్యుమెంట్ నెంబర్1296/2005 ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి. సంబంధిత డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో పి టి రమేష్, హనుమక్క సెల్ నెంబర్ 8341300834, 8106830591 లకు ఫోన్ చేసి అందజేయగలరు.

## పనులు ఆపారని పరుగెత్తుకొచ్చిన అధికారులకు.. మా నష్టం కనిపించలేదా?.. బాధిత రైతులు ఆగ్రహం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :ముదిగుబ్బ పుట్టపర్తి జాతీయ రహదారి పనులు అడ్డుకున్నామని ఉరుకులు, పరుగులు తీస్తున్న అధికారులకు మా గోడు, నష్టము కనిపించ లేదా? అని బాధిత రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణ శివారులోని జాతీయ రహదారి పనులను బాధిత రైతులు సోమవారం అడ్డుకొనడంతో వాటిని పరిశీలించాలంటూ స్థానిక అధికారులు సంఘటనా స్థలానికి చేరుకోవడం గమనించిన బాధిత రైతులు వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణ శివారులో చేపట్టిన జాతీయ రహదారి పనులను బాధిత రైతులు రెండవ రోజు సైతం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బాధ్యతలు మాట్లాడు తూ పట్టణ శివారులో కోట్లాది రూపాయలు విలువచేసే భూము లు, తద్వారా జీవనో పాధి కోల్పోతున్నా మని, తమకు న్యాయం చేయాలని గత కొంతకాలంగా ప్రభుత్వ కార్యాల యాలు, అధికారులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న స్పందించని అధికారులు, ఒక్క రోజు రహదారి పనులు అడ్డుకోవడం తో పనులు ఆగి పోయి, కాంట్రాక్టర్కు నష్టం వస్తుందని, పనులు ఆలస్యమైన అదనపు భారం పడుతుందని ఆలోచ నతో ఉన్నతాధి కారులు స్థానిక అధికా రులు ఉరుకులు పరుగులు పెడుతున్నారని, పనులు ఆలస్యం వలన కాంట్రాక్టు కలిగే నష్టాన్ని ఆలోచిస్తున్న అధికారులకు తాము కోల్పోయిన భూములు, తద్వారా ఏర్పడిన నష్టం, వత్తిడి అధికారులకు కనిపించలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడి పనులు ఆగిపోయిన కాంట్రాక్టర్ వేరేచోట పనులు చేసుకుని అవకాశం ఉందని, భూములు కోల్పోతున్న తమకు




ఎటువంటి ప్రత్యామ్నాయం లేదన్నారు. గతంలో సేకరించిన భూములకు కొద్దిపాటి పరిహారం అందించా రని, ప్రస్తుతం అదనంగా సేకరిస్తున్న భూములకు పరిహారం నేటికీ ప్రకటించలేదని వారు తెలిపారు. కోట్లాది రూపాయలు విలువ చేసే భూములు సేకరిస్తూ కొద్దిపాటి సొమ్ము తమకు అందివ్వడం దారుణమన్నారు. గతంలో జగనన్న కాలనీ కోసం ఎకరా 30 లక్షల పైగా చెల్లించి గత ప్రభుత్వం భూసేకరణ చేసిందని, వాటికన్నా విలువైన తమ భూములకు నామాత్రపు పరిహారం అందించడం అన్యాయం అన్నారు. తమ భవిష్యత్తు నష్టపోకుండా పరిహారం ప్రకటించే వరకు పనులు జరగని వ్వమన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నమోదైన స్థానిక మార్కెట్ ధర కన్నా ఎక్కువ పరిహారం అందించాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అగ్రికల్చర్ రీసెర్చ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్ , సనత్ కుమార్, విశ్వనాథ్, ప్రభాకర్ నాయుడు, హనుమంతు, రాజేంద్ర నాయుడు, జయ చంద్ర, రాగి నాయుడు, ప్రసాద్, నారాయణస్వామి, రైతులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం - జేఎన్టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : యోగ సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్య సిద్ధిస్తుందని అనంతపురం జేఎన్టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య తెలిపారు. మంగళవారం ఉదయం 11వ అంత ర్జాతీయ యోగా దినోత్స వాన్ని పురస్కరించుకొని జేఎన్టీయూ బాస్కెట్బాల్ మైదానంలో జేఎన్టీయూ సిబ్బందితో కలిసి యోగాసనాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జేఎన్టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు యోగాంధ్ర- 2025 మాసోత్సవ కార్యక్రమాల్లో భాగంగా తమ సిబ్బందితో కలిసి యోగాసనాలు వేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవితంలో వ్యాయామం చేయడమే మర్చిపోవడం జరుగుతోందన్నారు. ఇందువలన అనేక వ్యాధులకు గురికావాల్సి వస్తోందన్నారు. యోగ సాధన ద్వారా అపార ప్రయోజనాలు కలుగుతాయన్నారు. యోగ శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సును సమతుల్యం చేయడానికి దోహదపడుతుందన్నారు. ఇది కేవలం వ్యాయామం మాత్రమే కాదని శారీరక దృఢత్వం ప్రశాంతత, మనశ్శాంతిని అందించడానికి సహాయపడుతుందన్నారు. ప్రతిరోజు యోగా చేయడం నిత్య కృత్యంగా మార్చుకోవాలన్నారు. తద్వారా అనేక వ్యాధులను దూరం చేసుకునేందుకు వీలుంటుందన్నారు. ఈ సందర్భంగా యోగా గురువులు కృష్ణమూర్తి, గురు రాజారావులు కార్యక్రమంలో హాజరైన వారితో యోగాసనాలను వేయించారు. ఈ కార్యక్రమంలో కె ఎస్ ఎన్ మహిళా డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ రమణయ్య, జెఎన్టియు సిబ్బంది, పాల్గొన్నారు.

## దళితులకు సమాన హక్కులు కల్పించింది తెలుగుదేశం పార్టీ - ఎమ్మెల్యే



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కడపలో నిర్వహించిన టీడీపీ మహానాడు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దళితుల సంక్షేమం కోసం టీడీపీ చేసిన మంచి గురించి వివరించారు. సభ వేదికగా శ్రావణి మాట్లాడుతూ.. ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి నారా లోకేష్ తో పాటు తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులకు నమస్కారం తెలిపారు. ఎస్సీ సంక్షేమం గురించి మాట్లాడడం తన అదృష్టమన్నారు. నాడు అన్న ఎన్టీఆర్ దళిత బాంధవుడిగా నిలిస్తే నేడు చంద్రబాబు దళిత సంక్షేమం కోసం 27 పథకాలను తీసుకొచ్చారని కొనియాడారు.

ప్రతీ దళిత వాడలో సిమెంట్ రోడ్డు వేసి, మంచి నీటి వసతులు కల్పించిన ఘనత యువనేత లోకేష్ కే దక్కుతుందని శ్రావణి శ్రీ అన్నారు. దళిత రైతుల కోసం భూములు కొనుగోలు చేసి, వారికి భూములను పంచి సమాజంలో గౌరవం తీసుకొచ్చిన ఘనత టీడీపీదే అన్నారు. అణగారిన వర్గాల పిల్లలకు విద్య అందించాలని అన్నారు. దళితులు అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలనే ఉద్దేశంతో గతంలో ఎన్నడూ లేని విధంగా చంద్రబాబు సబ్ ప్లాన్ రూపంలో రూ. 40 వేల కోట్లను ఖర్చు చేశారన్నారు. అంటరానితనం నిర్మూలనకు జస్టిస్ పున్నయ్య కమిషన్ ద్వారా 42 సిఫార్సులు అమలు చేశారని, ఎస్సీ రిజర్వేషన్లను 14 నుంచి 15 శాతానికి పెంచారని శ్రావణి గుర్తు చేశారు. అలాగే లోక్‌సభ స్పీకర్‌గా బాలయోగి ని, శాసనసభ స్పీకర్‌గా ప్రతిభా భారతి ని, రాష్ట్రపతిగా కేఆర్ నారయణ్ ని, తొలి దళిత ఆర్థిక మంత్రిగా తమ తాతయ్య అయిన మహేంద్ర నాథ్ ని, తొలి దళిత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కాకి మాధవ్ రావు ని నియమించిన ఘనత కూడా టీడీపీదేనని శ్రావణి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## నారాయణ పాఠశాలను సీజ్ చేయాలి..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అనంతపురం జిల్లాలో విద్య మాఫియా ప్రారంభమైంది. ముఖ్యంగా నారాయణ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థి తల్లిదండ్రులను కార్పొరేట్ ఉచ్చులోకి లాగుతున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలల్లోనే పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్న నారాయణ పాఠశాలను సీజ్ చేయాలని కళ్యాణ్ దుర్గం బైపాస్ లో ఉన్న నారాయణ పాఠశాల ఎదుట ధర్నా చేశారు. అనంతరం శారద మున్సిపల్ హైస్కూల్లో ఉన్న డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. తక్షణమే నారాయణ పాఠశాలను సీజ్ చేయాలని లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని పరమేష్ హెచ్చరించారు.



కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్దు, ఉపాధ్యక్షులు తరిమెలగిరి, జిల్లా సహాయ కార్యదర్శి భీమేష్, పట్టణ నాయకులు విజయ్, జైవర్ధన్, భూషణ్, నంద కిషోర్, తరుణ్ శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.